సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 23 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 32
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం అష్టమి రా.10.05, మఖ రా.10.17 వర్జ్యం ఉ.9.31 నుంచి 11.13 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.37 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- అదానీ గ్రూప్‌పై అమెరికాలో కేసుతో నిన్న స్టాక్ మార్కెట్‌కు నష్టాలు
- నేడు పుంజుకున్న సెన్సెక్స్, నిఫ్టీ
- స్వల్ప లాభాలతో ట్రేడవుతున్న అదానీ గ్రూప్ షేర్లు

## క్షణం క్షణం ఉత్కంఠ



3 లో

- అక్రమ నిర్మాణాలపై మానవత్వంతో ఆలోచిస్తే సమాజం బాధపడవల్సి వస్తుందని వ్యాఖ్య
- కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి ఉంటుందన్న హైడ్రా కమిషనర్

## అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు



2 లో

- అవినీతిపరులపై తక్షణ చర్యలు ఉంటాయి
- ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తా, ప్రక్షాళన చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తా
- రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల మంత్రివర్యులు వాసంశెట్టి శుభాష్

### ఆంటీగ్వా, బార్బుడా ప్రధానితో
## మోడీ భేటీ



ఆంటీగ్వా–బార్బుడా ప్రధాని శ్రీ గేస్టన్ బ్రౌన్‌తో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. భారత్– కారికోమ్ రెండో శిఖరాగ్ర సమావేశాన్ని గయానాలోని జార్జిటౌన్‌లో నవంబరు 20న నిర్వహించిన సందర్భంగా వారిరువురు సమావేశమయ్యారు.వ్యాపారం, పెట్టుబడి, ఎస్ఐడీఎస్ కోసం సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు.. ఈ రంగాలలో ద్వైపాక్షిక సహరం అంశాన్ని ఇద్దరు నేతలూ చర్చించారు.

### జాతకాలు తేలేది
# నేడే

- మహాయుతి
- మహావికాస్ అఘాడీ
- దిగ్గజాల పోరులో విజేత ఎవరు?
- నేడు వెలువడనున్న మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాలు
- విజేత ఎవరని సర్వత్రా ఉత్కంఠ



6 లో

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. వీటితోపాటు నాందేడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు కూడా శనివారమే జరగనుంది. ఓట్ల లెక్కింపు కోసం మహారాష్ట్రవ్యాప్తంగా 288 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు 288 మంది పరిశీలకులను ఈసీ నియమించింది. ఉదయం 8 గంటలకు కౌటింగ్ ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించి తర్వాత ఈవీఎం ఓట్లను లెక్కించనున్నారు.

## ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు

- ఏ రాజకీయ నేత చేయని తప్పులు చేశారు
- అధికార యంత్రాంగం నిర్వీర్యమైంది
- మూడు ముక్కలాటతో ఏపీ విధ్వంసం
- రాజధాని లేకపోవటంతోనే ఆదాయం దెబ్బతిన్నది
- ప్రజల సొమ్మంతా దోచుకుతిన్నారన్న సీఎం చంద్రబాబు
- జగన్ అవినీతి వెలికి తీసేందుకే ప్రత్యేక మంత్రి ఉండాలి
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కు బీజేపీ శాసనసభాపక్ష నేత విజ్ఞప్తి

అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో తీవ్ర చర్చ జరిగింది. మాజీ సీఎం జగన్‌ను కూటమి సభ్యులు తూర్పారబట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మాజీ సీఎం జగన్ మోసం చేశారని అన్నారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు చేశారన్నారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. కూట్మి అధికారంలోకి వ్చ్చిన త్ర్వాత అభివృ్ద్ధి దిశ్గా ఏపీని తీసుకెళ్తున్నామ్ని, షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు



2 లో

### మహిళా సంఘాలకు
## 600 బస్సులు



రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పం మేరకు పలు చర్యలు చేపడుతున్నట్లు సీఎస్ శాంతికుమా రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మ అమ లుపై గురువారం సచివాలయంలో ఆమె ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయిం చాలని నిర్ణయిం చామని, మొదటి దశలో భాగంగా 150 బస్సులను వెంటనే కొనడా నికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

వివరాలు-7లో

### 26న అన్ని గ్రామ పంచాయతీల్లో
## విజయోత్సవాలు

- కేసీఆర్ ఆర్టీసీని అరిగోష పెట్టాడు
- తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి రావాలని చూస్తుంది బిఆర్ఎస్
- ప్రజల కోసం పని చేసేది ప్రజా ప్రభుత్వం
- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న మంత్రి సీతక్క



3 లో

లక్ష్మీనరసింహస్వామి దీవెనలు తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించే గొప్ప కార్యక్రమానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు కోమటిరెడ్డిగారు పట్టుబట్టి రూ. 210 కోట్ల నిధులు సాధించారు. ఈ ప్రాంత ప్రజలు కోమటిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేయాలన్నారు.

### హైకోర్టు
## సంచలన తీర్పు



3 లో

- తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచన
- ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో పెట్టుకొని దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసిన హైకోర్టు

### తెలంగాణ తల్లి
## విగ్రహం ఏర్పాటు

**పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**

- అక్కడి కూలీలను పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి
- పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్న సీఎం
- డిసెంబర్ 9న విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం

తెలం గాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పా టు పనులను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను సీఎం అడిగి తెలుసుకు న్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్ తెలం గాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమం త్రి, ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర సచివా లయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఆగస్టు 28న సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు.



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రూ. 13000 కోట్లు
## దారి మళ్లాయ్

- జాబ్ కార్డుల జారీపైనాలోతుగా విచారణ జరిపిస్తాం
- వ్యవసాయాన్ని ఉపాధితో అనుసంధానం చేస్తాం
- కాలువల్లో తూడు కూడా ఉపాధిహామీలోనే చేయొచ్చు
- అసెంబ్లీలో స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్



2 లో

ఉపాధి హామీ పథకం పనులను గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని, ఆ నిధులను పెద్ద మొత్తంలో దారి మళ్లించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కాళ్యాణ్ అన్నారు. జాబ్ కార్డుల జారీలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### భారతీయ సంస్కృతిని
## పటిష్ఠం చేయాలి

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- లోక్ మంథన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముర్ము



7 లో

## విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి



7 లో

- అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- కార్యవర్గ భేటీలో డిప్యూటీ సీఎం, టీపీసీసీ చీఫ్ దిశానిర్దేశం
- 'ముఖాముఖి'లో ఫిర్యాదుల స్వీకరణ

### ఉద్దానం పరిశోధనా కేంద్రంలో
## 75 శాతం పోస్టులు ఖాళీ



2 లో

- జగన్‌మోహన్ రెడ్డి దీనిపై శ్రద్ధ పెట్టలేదు
- శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి శాస్వత పరిష్కారానికి చర్యలు
- కిడ్నీ పరిశోధనా సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం
- శాసన సభలో ఆరోగ్య, శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

# రాంగోపాల్ వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన రెండు ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. ఇప్పటికే దాఖలు చేసిన పిటిషన్ తో కలిపి వచ్చే మంగళ వారం విచారణ చేస్తామని ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది.. కాగా, ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాల్లో తనపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు దర్శకుడు వర్మ.. అయితే, గురువారం రోజు కూడా వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసిన విషయం విదితమే.. దీంతో.. ఆర్జీవీ దాఖలు చేసిన అన్ని బెయిల్ పిటిషన్లపై విచారణ మంగళవారం చేపట్టనుంది ఏపీ హైకోర్టు. కాగా, తనపై అనకాపల్లి, గుంటూరు జిల్లాల్లో నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని తాజాగా హైకోర్టులో ఆర్జీవీ పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే.. సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌పై అసభ్యకర పోస్టులు పెట్టారంటూ తెలుగుదేశం పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులతో ఆర్జీవీపై కేసులు నమోదు అయ్యాయి.. ఇక, ఇదే వ్యవహారంలో ఆర్జీవీపై ప్రకాశం జిల్లా మద్దిపాడులో కేసు నమోదు అయ్యింది.. అయితే, ఆ కేసును క్వాష్ చేయాలని రామ్‌గోపాల్ వర్మ.. హైకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు.. విచారణకు హాజరుకావాల్సిందేనని తేల్చిచెప్పింది హైకోర్టు.. కానీ, ఈ కేసులో మూడు రోజుల క్రితం పోలీసుల విచారణకు హాజరు కావాల్సిన ఆర్జీవీ దుమ్మా కొట్టాడు.. వారం రోజుల గడువు కోరారు.. దీంతో.. ఈ నెల 25న విచారణకు రావాలంటూ మరోసారి రామ్‌గోపాల్ వర్మకు నోటీసులు పంపించారు పోలీసులు.. అయితే, ఈ లోపుగానే హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు ఆర్జీవీ.. ఇక, ఈ వివాదం ఇక్కడితో అయిపోయిందుకోవడానికి వీలులేదు.. ఆర్జీవీపై మరిన్ని ఫిర్యాదులు అందుతున్నాయి.

## రూ. 13000 కోట్లు దారి మాళ్లాయ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉపాధి హామీ పథకం పనులను గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని, ఆ నిధులను పెద్ద మొత్తంలో దారి మళ్లించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కాళ్యాణ్ అన్నారు. జాబ్ కార్డుల జారీలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు, నిర్లక్ష్య ధోరణిపై శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. వులు ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ సమాధానం ఇచ్చారు. ఉపాధి పథకం అనేది డిమాండ్ ఆధారిత పథకమన్నారు. నైపుణ్యం లేని మ్యానువల్ పనిని చేయడానికి కూలీనాలీ జనానికి 100 రోజులు పని కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో కొత్తగా పని కోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు ఇస్తున్నామని, 100 రోజులు పని కల్పించని స్థితిలో 15 రోజులు వేతనం పరిహారం చెల్లిస్తున్నామన్నారు. జాబ్ కార్డుల జారీలో జరిగిన అవకతవకలపై తప్పని సరిగా చర్యలు తీసుకుంటామన్నారు.

అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 4500 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపౌండ్‌తో నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం ఛ13వేల కోట్లు దారి మళ్లించిందని.. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులను ఉపాధిహామీతో అనుసంధానం చేస్తామన్నారు. కాలువల్లో తూడు తొలగింపు పనులను డిస్ట్రిబూటర్ కమిటీలు చేపడుతాయని, కానీ తూడు తొలగింపు పనులు అత్యవసరమైతే స్థానిక ఎమ్మెల్యే కోరితే ఆ పనులు చేపట్టవచ్చున్నారు. ఇక శ్మాశాన వాటికల్లో పనులను ఉపాధిహామీతో అనుసంధానం చేస్తామన్నారు.

# ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు

- ఏ రాజకీయ నేత చేయని తప్పులు చేశారు
- అధికార యంత్రాంగం నిర్వీర్యమైంది
- మూడు ముక్కాట్లో ఏపీ విధ్వంసం
- రాజధాని లేకపోవవంతోనే ఆదాయం దెబ్బతిన్నది
- ప్రజల సొమ్మంతా దోచుకుతిన్నారన్న సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో తీవ్ర చర్చ జరిగింది. మాజీ సీఎం జగన్‌ను కూటమి సభ్యులు తూర్పారబట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మాజీ సీఎం జగన్ మోసం చేశారని అన్నారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు చేశారన్నారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. కూట్మి అధికారంలోకి వ్చిన త్ర్వాత అభివృద్ధి దిశ్గా ఏపీని తీసుకెళ్తున్నామ్ని, షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని చంద్ర్బాబు ధ్వజమెత్తారు. రాజధాని ఉంటే ఏటా ఆదాయం పెరిగేది, హైదరాబాద్‌తోనే తెలంగాణ ఆదాయం పెరిగింది, కానీ, మూడుముక్కలాటతో అమరావతి ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు.

**ఆయన స్కామ్ లీడరయ్యారు– విష్ణుకుమార్ రాజు**

బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచంలో ఏ కుంభకోణం జరిగినా మాజీ సీఎం జగన్ పేరు వస్తోందని అన్నారు. అమెరికాలో జగన్‌పై చార్జిషీట్ వేశారని..అందులో జగన్ పేరు ఉందన్నారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టుల్లో కూడా అదానికి వాటా ఇచ్చారని చెప్పారు. మాజీ సీఎం జగన్‌కు ఛ1750 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. అమెరికా నుంచి చాలా మంది ఫోన్ చేసి జగన్ గురించి తనను అడుగుతున్నారని చెప్పారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కోరారు. ఇది ప్రజా సొమ్ము కావడంతో దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏమి చేయకపోయినా ఆయనను 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై అందరం బాధపడ్డామన్నారు. జగన్ ఎవడబ్బ సొమ్మని రుషికొండపై ప్యాలెస్ నిర్మించారని ప్రశ్నించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నిజానిజాలు తేల్చాల్సి అవసరం ఉందన్నారు.

**ఏపీ ప్రతిష్ట దెబ్బతీశారు..**

రాష్ట్ర పేరు ప్రతిష్టలు దెబ్బ తింటున్నా మనం చేతులు ముడుచుకొంటే ఎలా అని బీజేపీ ఎమ్మెల్యే ప్రశ్నించారు.

## రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు మంత్రి హామీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులకు సమగ్ర సంరక్షణ అందించడానికి రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు కు 30 కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ల ఏర్పాటు విధానం ద్వారా తీవ్రమైన కేసులకు చికిత్స అందించే సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సచివాలయంలో కలిసి రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. క్రిటికల్ ట్రామా కేర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా రోగులకు ప్రత్యేక సంరక్షణ, పర్యవేక్షణ అవసరం కాబట్టి, ప్రస్తుత సామర్థ్యం సరిపోదని అందువల్ల మెరుగైన పేషెంట్ కేర్ కోసం రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు 30 కోట్ల మంజూరు చేయాలనీ రవాణా శాఖ మంత్రి కోరగా ఆరోగ్య శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి ఛ30 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

## అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, అవినీతి పరులపై తక్షణ చర్యలు ఉంటాయని, ప్రతి అంశాన్ని పరిశీలించి, శాఖలో ప్రక్షాళన చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బ్రాయిలర్లు, బీమా వైద్య సేవలు మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. తాను కార్మిక కర్మాగారముల బ్రాయిలర్ల మరియు కార్మిక భీమా వైద్య సేవల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ముందు దృష్టితో ప్రమాదాలు ఎక్కువగా జరిగే, అదేవిధంగా అధిక పరిశ్రమలు గల ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నందు అధికారులతో మరియు ఫ్యాక్టరీల యజమాన్యులతో జూలై 30న సమావేశాన్ని నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. కర్మాగారముల శాఖకు సంబంధించి విశాఖపట్టణం 2 వా సర్కిల్ లో కర్మాగారాల ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పి చిన్నారావు మీద విశాఖపట్నం పర్యటనలో ఫ్యాక్టరీల యజమానుల నుండి ఇతరుల నుండి అనేక ఫిర్యాదులు తన దృష్టికి రావడం జరిగిందన్నారు. అందిన ఫిర్యాదులపై శాఖ పరమైన సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. అధికారులు ఆ ఫిర్యాదులపై విచారణ జరిపి నివేదిక తనకు అందించారన్నారు. నివేదికలో అతనిపై వచ్చిన ఫిర్యాదులు వాస్తవమేనని తెలిసిందన్నారు. దీంతో అతనిని తన విధులనుండి సస్పెండ్ చేయవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్మిక కర్మాగారముల బాయిలర్లు మరియు కార్మిక బీమా వైద్య సేవల శాఖలలో ఏ అధికారి లేదా ఏ ఉద్యోగిపై ఎటువంటి ఆ ఫిర్యాదులు తన దృష్టికి వచ్చిన వెంటనే ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించి ఆరోపణలు రుజువైనట్లయితే తక్షణమే వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం అండదండలతో కార్మాగారముల శాఖలో కొంతమంది అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడం, ఫ్యాక్టరీల యాజమాన్యం వారిని ఇబ్బందులకు గురి చేయడం వంటి అనేక ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయన్నారు. అందువల్ల కర్మాగారముల శాఖ నుండే తన ప్రక్షాళన ప్రక్రియ మొదలు పెట్టానన్నారు.

# రాష్ట్రంలో కళలు సంస్కృతి సాంప్రదాయాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడంలో తన వంతు కృషి చేస్తా
- ఏపీ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కలలు, సంస్కృతి, సాంప్రదాయాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడంలో తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె హరిత బెర్మ్ పార్కులో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం బాధ్యతాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ కూడా రాజకీయాల్లోకి వచ్చి సమాజానికి సేవ చేయడానికి చాలామంది ఆలోచిస్తున్నారన్నారు. అలా నాకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రిజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి ఆశయాలకు ఆకర్షితులైన వ్యక్తిగా నాకు ఈ అవకాశం రావడం చాలా సంతోషమన్నారు. పదవికి ప్రొఫెషనలిజం ను జోడించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వందల మంది ప్రొఫెషనల్ వల్ల నాకు ఈ అవకాశం దక్కిందని ఇది వారందరికీ దక్కిన గౌరవంగా నేను భావిస్తున్నానన్నారు. ఐటీ ఉద్యోగులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ ఎక్కువ సమయం పని చేస్తారన్నారు. ప్రొఫెషనల్ కు ప్రతిరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే రోజువారి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని......... ఎక్కువమంది ప్రొఫెషనల్స్ ను రాజకీయాల్లో ఎలా తీసుకురావాలో ఆలోచిస్తున్నామన్నారు. నాకు వచ్చిన పదవి ప్రొఫెషనల్ కు ఇచ్చిన గౌరవం గా భావిస్తానన్నారు. ఏ పని చేసిన పూర్తి బాధ్యతతో పనిచేయమని ముఖ్యమంత్రి చెప్పిన విధంగా మన సంస్కృతి, సాంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తానన్నారు. దేశ విదేశాల్లో మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రమోట్ చేయాల్సిన అవసరం మనపై ఉందని దీనికి సాంకేతికను జోడించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కష్టించి పనిచేస్తానన్నారు. ఉప సభాపతి రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ ఐటీ రంగంలో రాణించి రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు హైదరాబాదులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఉన్న గౌరవాన్ని తెలిపిన ఐటీ ప్రొఫెషనల్ సభ సక్సెస్ కావడంలో ముందున్న వ్యక్తి తేజస్విని అని అన్నారు. రాబోయే రోజుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసి ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నాకు కూడా మన సంస్కృతి సంప్రదాయాలు అంటే ఎనలేని అభిమానం అన్నారు. కల్చర్ క్వీన్ గా తేజస్విని పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర కళలు, సంస్కృతికి పెట్టింది పేరు అన్నారు. ఐటీ రంగానికి చెందిన తేజస్విని సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా సృజనాత్మకతను వెలికి తీసి తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తారని భావిస్తున్నానన్నారు. సాంస్కృతి వైభవం కోసం తేజస్విని జానపద కళల కోసం గుమ్మడి గోపాలకృష్ణ ఇరువురు కలిసి పనిచేసి రాష్ట్రానికి సాంస్కృతిక పునర్ వైభవం తెచ్చేలా కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తేజస్విని పొడపాటితో చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అశోక్ బాబు, శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కామినేని శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ జెడ్పి చైర్ పర్సన్ గద్దె అనురాధ, మాల్యాద్రి, పట్టాభిరామ్, ఆనం వెంకట రమణారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణా రంగారావు, ఎమ్మెల్సీ దువ్వాడవు రామారావు, నాయకులు జే జనార్ధన రావు, బాలకోటయ్య, మాజీ ఎంపీ కనకమెడల రవీంద్ర, సీఈఓ శ్రీనివాస్ తదితరులు చైర్పర్సన్ను అభినందించిన వారిలో ఉన్నారు.

# ఉద్దానం కిడ్నీ పరిశోధనా కేంద్రంలో పోస్టులు ఖాళీ

- జగన్మోహన్ రెడ్డి దీనిపై శ్రద్ధ పెట్టలేదు
- శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి శాస్వత పరిష్కారానికి చర్యలు
- కిడ్నీ పరిశోధనా సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం
- శాసన సభలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్దానంలో నిర్మించిన కిడ్నీ పరిశోధనా కేంద్రంలో సరిపడా స్పెషలిస్టులు, ముఖ్యంగా నెఫ్రాలజిస్టులు, సిబ్బందిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సరిపడా నియమించలేదని, ఐదేళ్ల కాలంలో దీని పట్ల ఏమాత్రం శ్రద్ధపెట్టలేదని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శానన సభలో ఉద్దానం కిడ్నీ పరిశోధనా కేంద్రంపై సభ్యులు గౌతు శిరీష, కూన రవికుమార్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

ఉద్దానంలో కిడ్నీ సమస్య ఆందోళనకరమైన విషయమని, దీర్ఘకాలిక సమస్య అని అన్నారు. కిడ్నీ సమస్యలతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సమస్యపై గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో జార్జియాతో ఒప్పందాన్ని(ఎంఓయూ) కుదుర్చుకోవడం ద్వారా ఇక్కడ పరిశోధనా కేంద్రాన్ని నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆ ప్రాంతంలో పర్యటించాక దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టిసారించారన్నారు. స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2019 డిసెంబరులో ఆర్భాటంగా జగన్మోహన్ రెడ్డి అక్కడ కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప సరిపడా వైద్య నిపుణుల్ని, సిబ్బందిని నియమించలేదన్నారు.

ఆరుగురు నెఫ్రాలజిస్టులకు గాను కేవలం ఒక్కరే ఉన్నారని, యూరాలజీలో ఆరుగురు అవసరం ఉండగా, నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అనిస్తీషియా విభాగంలో 8 మందికి ఆరుగురు, రేడియాలజిస్టులు నలుగురు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరన్నారు. అన్ని విభాగాల్లోనూ మొత్తం 61 మంది కావాల్సి ఉండగా, కేవలం 17 మంది మాత్రమే ఉన్నారనీ, 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి వివరించారు. 75 శాతం మేర పోస్టుల్ని భర్తీ చేయకుండా, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించలేదన్నారు. అక్కడి నీటిలో భార లోహాలు(హెవీ మెటల్స్), సిలికా, వురుగు మందుల అవశేషాలు, తీవ్రమైన డీహైడ్రేషన్ తదితర సమస్యలున్నట్లు నిపుణుల బృందం గుర్తించిందని, ప్రధానంగా జెనిటిక్స్ సమస్యలున్నట్లు కూడా గుర్తించారని మంత్రి వివరించారు.

ఇక్కడి ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందని, సురక్షితమైన నీరు వాడాలని మంత్రి సూచించారు. ఇక్కడున్న కొరతల్ని తీర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. నాన్ రికరింగ్ కింద రూ.84 కోట్ల వరకు ఖర్చు చేశామనీ, రికరింగ్ కింద రూ. 8.19 కోట్ల మేర రావాల్సి ఉందని, దీని కారణంగా జీతాలు చెల్లించలేదనే విషయం తన దృష్టికొచ్చిందని, అధికారులతో మాట్లాడి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. బయటినుండి వచ్చి ఇక్కడ పనిచేసేందుకు స్పెషలిస్టులు సుముఖంగా ఉండకపోవచ్చని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇన్సెంటివ్స్ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. కిడ్నీ పరిశోధనా కేంద్రంలో పనిచేసే స్పెషలిస్టుల టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని సభ్యులు అడిగారని, ఇప్పటికే ఇది శ్రీకాకుళం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్నందున స్పెషలిస్టులకు టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద 53, ఎన్టీఆర్ వైద్య సేవ కింద 217 డయాలసిస్ కేంద్రాలు రాష్ట్రంలో పనిచేస్తున్నాయని, అమదాలవలసలో కూడా



డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తి స్థాయిలో సర్వే చేయించి శాస్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ సభకు తెలిపారు. జన్యుపరమైన అధ్యయనం, పరిశోధనల కోసం అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీ తో ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించినంత మాత్రాన సరిపోదని, సరిపడా డాక్టర్లు, వైద్య నిపుణులు, ఇతర సిబ్బందిని నియమించకపోవడం వల్లే ఆశయం నెరవేరలేదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తిస్థాయిలో సమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ను ఆ జిల్లా మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు కోరగా త్వరలో పర్యటించి, సమీక్షిస్తానని మంత్రి సత్యకుమార్ సభలో ప్రకటించారు. డయాలసిస్ రోగులకు ఇప్పటికే రూ. 10,000 ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని, మందుల వాడకానికి కూడా రూ.5,000 ఇస్తే బాగుంటుందని సభ్యులు చేసిన సూచనను పరిగణలోకి తీసుకుని ఆర్థిక శాఖతో సంప్రదించాక దీనిపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు.

## ఆ పోస్ట్ విపాక్షాలది : పెద్దిరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) కి ఎన్నికలు నిర్వహించాల్సి రావడం దురదృష్టకరమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు పార్టీ తరఫున శుక్రవారం ఆయన ప్రకటించారు. ఇప్పటివరకు ప్రతిపక్షానికి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, కూటమి ప్రభుత్వం ఆ ఆనవాయితీకి విరుద్ధంగా చేస్తోంది. అందుకే ఈ ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నాం. గతంలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా పీఏసీ ప్రతిపక్షానికే ఇచ్చారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు కూడా అనేకసార్లు పదవి అప్పగించారు. పార్లమెంట్లో సైతం ఇలాంటి పరిణామం అనేకసార్లు చోటు చేసుకుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అనేది ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతుంది. అందుకే ప్రతిపక్షానికి ఇస్తారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల్లో అన్నింటా ప్రతిపక్షానికే పీఏసీ ఇస్తారు. ఒక్క తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌లో తప్ప మిగిలిన అన్నిదేశాల్లో విపాక్షే ఆ పోస్ట్ ఇస్తారు. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం దగ్గరి నుంచి కోల్ గేట్ స్కామ్, కామన్ వెల్త్ గేమ్స్ కుంభకోణం.. అన్నీ పీఏసీనే వెలికితీసింది. 1994లో కాంగ్రెస్ పార్టీ కి ప్రతిపక్ష హోదా లేకపోయినా కాంగ్రెస్ కి పీఏసీ చైర్మన్ ఇచ్చారు. మాకు గతంలో 151 మంది ఎమ్మెల్యేలు బలం ఉన్నా టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కి పీఏసీ చైర్మన్ ఇచ్చాం. కానీ, ఇప్పుడు పీఏసీకి ఎన్నికలు నిర్వహించడం దురదృష్టకరం. ఈ ప్రభుత్వం ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పీఏసీ చైర్మన్ ను ఇవ్వడం లేదు. అందుకే.. ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం అని పెద్దిరెడ్డి ప్రకటించారు.

## లక్ష టున్నుల ఎగుమతులే లక్ష్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఏడాది రాష్ట్రం నుంచి లక్ష టన్నుల అరటి ఉత్పత్తిని విదేశాలకు ఎగుమతి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా నుంచి ముంబయి పోర్టుకు వెళ్లే అరటి కంటెయినర్ల రైలును సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు. లక్ష మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతులే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఏపీ ఎంఐపి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏడి హర్ నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని మోడీతో ప్రకటన చేయించండి

- నాడు సంక్షేమం, నేడు అభివృద్ధి పేర ప్రజలపై భారాలను సహించం
- పిఏసి చైర్మన్ ప్రతిపక్షాలకే ఇవ్వాలి
- కూటమి పార్టీ నేతలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సవాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ స్టీల్‌ప్లాంట్ పై అసెంబ్లీ, శాసన మండలిలో చర్చ జరిగిందని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయడానికి ప్రభుత్వం నిరాకరించిందని పైగా ప్రైవేటీకరణ జరగదని గతంలో కుమారస్వామి చేసిన ప్రకటనను కూటమి పార్టీల నేతలు చెప్పడం సరైంది కాదని, ఇదే నిజమైతే విశాఖలో ఈనెల 29న పర్యటించనున్న ప్రధానమంత్రి మోడీ చేత బహిరంగ సభలో ప్రకటన చేయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు.. టిడిపి, జనసేన రాష్ట్ర నాయకులకు సవాల్ విసిరారు. శుక్రవారం ఉదయం విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో గల ఎన్‌పిఆర్ భవన్‌లో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.లోకనాథం సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి ప్రైవేటీకరణ జరగదని అభయ హస్తం ఇచ్చినట్లు చెప్పారని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారని అన్నారు. అయితే కుమార స్వామి అన్న మరో మాటను ప్రధానే దీనిపై అంతిమ ప్రకటన చేయాల్సి ఉందని కుమారస్వామి చెప్పిన రెండో మాటను వదిలేశారని రాష్ట్ర పాలకులపై మండిపడ్డారు. కేంద్ర కేబినెట్‌లో టిడిపి భాగస్వామ్యం అయ్యిందని కేబినెట్‌లోనైనా తీర్మానం చేయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవా లన్నారు. ప్రైవేటీకరణపై కేంద్రంలోని బిజెపి 2 కమిటీలు (ట్రాన్జేక్షన్, అసెస్‌మెంట్) వేసిందని వీటిని రద్దు చేయకుండా ప్రైవేటీకరణ లేదని చెప్పడం అంటే ఎవరిని మోసం చేయడానికని శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్‌పై వచ్చారని తనను కలిశారని కానీ వివరాలు ఇవ్వలేదని పవన్ కల్యాన్ అనడం సరైంది కాదని అన్నారు.

ప్రభుత్వం వద్ద నిజంగా వివరాలు లేవా ? ప్రభుత్వం రప్పించుకోనక్కర్లేదా ? అని ప్రశ్నించారు. కూటమి అధికారం లోకి వచ్చిన ఈ 6 నెలల్లో ఏనాడైనా స్టీల్‌ప్లాంట్ పై రాష్ట్ర కేబినెట్‌లో చర్చించారా ? స్టీల్ ప్లాంట్‌ను ఎలా రక్షించాలో చర్చించారా ? కానీ అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద మిట్టల్ కంపెనీకి ఎంత రాయితీలు, భూమి, విద్యుత్ ఇవ్వడానికి పోర్టు లింకేమిటి అంటూ 2 సార్లు చర్చించారని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఉద్దేశించి నిర్మించిన గంగవరం పోర్టు గురించి మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. 2033 నాటికి చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి గంగవరం పోర్టు హేండోవర్ కావాలని ఉన్నా గత ప్రభుత్వం తన 16 శాతం వాటాను వదిలేసుకుందని, దీంతో స్టీల్‌ప్లాంట్‌కు కష్టాలు మొదలయ్యాయన్నారు. గంగవరం పోర్టు భూమిని అదానీ అడుగుతుంటే ఈ ప్రభుత్వం మిట్టల్ కోసం తీర్మానాలు చేస్తూ అదానీకి పోర్టు భూములు వదిలేస్తే సిపిఎం ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎవ్వరికీ ఇవ్వని మెజారిటీ విశాఖ గాజువాకలో టిడిపిపై నమ్మకం ఉంచి మెజారిటీ ఇచ్చినా ఈ ప్రభుత్వానికి వైజాగ్ స్టీల్ కార్మికులపై కఅతజ్ఞత లేదా ? అని విఎస్సార్ ప్రశ్నించారు.

**అదానీపై అరెస్ట్ వారెంట్ జారీచేసే దమ్ము ఉందా ?**

అదానీ కుంభకోణం ప్రపంచాన్నే షేక్ చేసిందని, గతంలో అదానీ ఆర్థిక భాగోతాలపై హిడెన్ బర్గ్ నివేదించిందని ఆంధ్రప్రదేశ్‌ను మింగేయాలని అదానీ చూస్తుంటే ప్రభుత్వం మిన్నకుండడం తగదని శ్రీనివాసరావు అన్నారు. 2029 కోట్లరూపాయలు లంచాలను అదానీ ఇచ్చారని అందులో రూ.1750 కోట్లు ఏపి లోనూ, కేంద్రంలో అధికారులకు ఇచ్చారని తెలుస్తుందన్నారు. అదానీపై అరెస్ట్ వారెంట్ జారీచేసే దమ్ము ఉందా రాష్ట్ర ప్రభుత్వానికి ? అవినీతిని అరికట్టరా ? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని మింగేయాలని అదానీ



చూస్తున్నాడని 11 వేల ఎకరాలు సత్యసాయి జిల్లా, నంద్యాల, మన్యం జిల్లాల్లో హైడెల్ పవర్ ప్రాజెక్టుల కోసం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండకుండా అదానీని 41 ఎ నోటీస్ ఇచ్చి ఎవరు డబ్బులు తీసుకున్నారో రహస్యాన్ని బయటపెట్టి అరెస్ట్ చేస్తారా ? లేదా ? అని డిమాండ్ చేశారు. పవన్ సనాతన ధర్మం డిక్షనరీలో అవినీతి గురించి ఉందా ? లేదా ? ఆయన స్పందించాలన్నారు. సోలార్ పవర్ అర్థరూపాయికి వస్తుందని, అదానీ మనపై 2.49 పైసలు మన నెత్తిన రుద్దాలని చూస్తున్నారని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.

అదానీతో ఏం చర్చలు చేశారో బయటపెట్టాలని, ట్రూ ఆప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తేనే అదానీ అవినీతికి అడ్డుకట్ట పడుతుందని లేదంటే అదానీతో కూటమి కుమ్మక్కయిందని ప్రజలు భావిస్తారని హెచ్చరించారు. రోడ్డువేసి టాక్సులు వేస్తామనడం చూస్తే కేంద్ర గ్రామీణ రూ.వేలకోట్ల నిధులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు.

## విశాఖలో ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సుడిగాలి పర్యటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి విశాఖలో సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం ఆయన విశాఖలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి విశాఖకు వచ్చిన ఆయన ఫైబర్ నెట్ వర్క్ ఆపరేషన్ సెంటర్ను పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్న ఏపీ ఫైబర్ నెట్ కార్యాలయాన్ని పరిశీలించి అక్కడి ఉద్యోగులతో ముచ్చటించారు. ఏపీ ఫైబర్ నెట్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఫైబర్ నెట్ లో బాక్సుల కొరత ఉందని త్వరలో ఆపరేటర్లకు ఫైబర్ నెట్ బాక్సులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ఫైబర్ నెట్ కు సంబంధించి ఆపరేటర్లు ఎలాంటి ఆ భయాందోళనలో పెట్టుకోవద్దని త్వరలోనే ఏపీ ఫైబర్ నెట్ వర్క్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు కుట్ర కోణాన్ని నిగ్గు తేల్చాలి!

■ తెలంగాణ ప్రజల అభివృద్ధే మా అజెండా బీరాలు ■ ప్రజా పక్షాన అంటూ ప్రతిపక్షం విపరీత పోకడలు
■ "మార్పు మొదలైందంటూ" సిఎం రేవంత్ దూకుడు ■ రేవంత్' వన్ మ్యాన్ షో చూపిస్తున్నారన్న విశ్లేషకులు ■ "బిసీల రాజ్యాధికారం"తో నడుస్తున్న యావత్ రాజకీయం


నీరుకొండ ప్రసాద్
9849625610




దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ రాజకీయ నాయకుడు, అంతర్జాతీయంగా పేరున్న చంద్రబాబు వంటి హైప్రొఫైల్ ఉన్న వ్యక్తినే అంత అన్యాయంగా కుట్రలు చేసిఅర్ధరాత్రి అరెస్టు చేసారు అంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటి? ఒక తాడూ బొంగరం లేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపి తన అహం చల్లార్చుకున్నజగన్ రెడ్డి కుట్ర కోణం పై వాస్తవాలు నిగ్గుతేల్చి సంభందిత అధికారులు పై చర్యలు తీసుకోవాల్సి వుంది. చంద్రబాబు అక్రమ అరెస్ట విషయంలో సీఎం సలహాదారుల తో పాటు కొందరు అధికారులు బరితెగించి వ్యవహరించారు. పగ, ప్రతీకారంతో పొరలు కమ్మిన జగన్ కళ్ళల్లో వికృతానందం చూడటానికి సిఐడి అధికారులు బరితెగించి వ్యహరించారు .సిఐడి జగన్ కి ప్రవేటు సైన్యంలా పని చేసారు. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన పోలీసులు జగన్ రెడ్డికి పాదపూజ చెయ్యడానికి పోటీ పడ్డారు. చంద్రబాబును ఎలాగైనా అరెస్టు చేసి కక్షసాధించాలన్న ధోరణితో భారీ కుట్రలకు పాల్పడ్డారు. ఆయనను అరెస్టు చేయడం కోసం ఏక కాలంలో 3 విభాగాల్లో ఫైళ్లను మాయం చేశారు. ఒకేసారి ఈ ఫైళ్లను మాయం చెయ్యడం వెనుక జరిగిన కుట్ర కోణం వుంది. ఆ రోజు ఆ ఫైళ్లు అందుబాటులో ఉంటే చంద్రబాబుపై కేసు నమోదు చేయడం కుదరదు. అందుకు ముందుగా ఆ ఫైళ్లు మాయం చేసి అక్రమ అరెస్టుకు కుట్ర పన్నారు. ఆ కుట్ర కేసులో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని బెదిరించి చంద్రబాబుకు వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం చెప్పించారు. ఆ అధికారిని తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించుకొని గతంలో తనను జైలుకు పంపించిన చంద్రబాబును ఇప్పుడు జైలుకు పంపాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఉండదా అని, ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సంతోష పెట్టడానికైనా మీరు చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వాల్సిందే అని ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి బెదిరించారు. తన రాజకీయ జీవితం మచ్చలేకుండా ముగియాలని చంద్రబాబు భావించేవారు. కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచింది అన్నట్టుగా ఏ తప్పు చెయ్యక పోయినా ఆయన జైలుకు వెళ్లాల్సి రావడం దురదృష్ట కరం .ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను తారు మారు చేసి కుట్ర పూరితంగా ఏ తప్పూ చేయక పోయినా,ఏ ఒక్క ఆధారం చూపకుండా రాజకీయ కక్షసాధింపుతో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్ట్ చేసి 53 రోజులు జైలు లో బంధించి వేధించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడానికి జగన్ ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో మహాకుట్రకు పాల్పడింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడం అక్రమమని, కేసు పెట్టడంపై ఆనాడే న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు సీఐడీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోయింది. అసలు ఈ కేసే అక్రమమని, చంద్రబాబును కుట్రపూరితంగా కేసులో ఇరికించి అరెస్ట్ చేశారని మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

సియం సీటులో కూర్చున్న దగ్గర నుంచి కక్షలు కార్పణ్యాలతో రగిలిపో య్యారు జగన్ రెడ్డి .అవినీతి కేసులలో తాను జైలు జీవితం గడపాల్సిరావడానికి చంద్రబాబు కారణం అన్నఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్టు చెయ్యడమే లక్ష్యంగా పని చేశారు. నైపుణ్యాభివృద్ధి సంస్థలో నిధులు దుర్వినియోగం జరిగాయంటూ 2021లో కేసు నమోదు చేసి 2023 చివరిలో నిధుల దుర్వినియోగం జరిగిందంటు చంద్రబాబును అరెస్టు చేశారు. కానీ నిధులు విడుదల చేయడంలోనూ, ఒప్పందాలపై నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీగా వున్న, సంబంధిత శాఖ కార్యదర్శిగా సంతకాలు చేసిన ప్రేమచంద్రారెడ్డిని మాత్రం కేసులో ముద్దాయిగా చేర్చలేదు. 2021లో కేసు నమోదు చేసినప్పుడు చంద్రబాబును నిందితుడిగా చేర్చలేదు. రెండున్నరేళ్ల తర్వాత ఎవరో ఆడిటర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చంద్రబాబును డైరెక్టుగా అరెస్టు చేశారు. ఈ కేసులో నిజంగా తప్పు జరిగినా, నిధుల దుర్వినియోగం జరిగినా అందుకు ప్రథమంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ ప్రేమచంద్రారెడ్డిని బాధ్యుడిని చేయాలి. గతంలో జగన్ కంపెనీలకు నిధులు పంపిన వ్యక్తులకు మేళ్లు చేయడంలో నిబంధనలు పాటించలేదన్న కారణంగా అప్పట్లో పలువురు ఐఏఎస్ అధికారులను కూడా అరెస్టు చేశారు. కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా ఏకంగా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ప్రత్యేకంగా అరెస్టు చేశారు. చంద్రబాబు అరెస్టు సందర్భంగా జగన్ ప్రభుత్వం అత్యుత్సాహం, వికృతం,వికారం ప్రదర్శించింది. చంద్రబాబు ప్రధాన నిందితుడుగా భావించి ఉంటే, అందుకు తగిన ఆధారాలు చూపాలి. ఆధారాలు ఉంటే పగటి పూటే ఆయన ఇంటి వద్దే అరెస్టు చేయాలి. లేకుంటే నోటీసులు ఇచ్చి పిలిపించుకొని అరెస్టు చేయాలి. అలా కాకుండా పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి నంద్యాల వెళ్లిన చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయాల్సిన అవసరం ఏమిటి? అసలు చంద్రబాబుపై ఏపీ సీఐడీ పెట్టిన కేసు కూడా డొల్లతనంతో కూడుకున్నది. సీఐడీ అధికారులు అత్యుత్సాహంతో చంద్రబాబుపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు పెట్టారు. కానీ ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌ను ప్రయోగించాల్సింది అవినీతి నిరోధక శాఖ కదా? మరి ఇక్కడ సీఐడీకి ఏం పని? జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి స్కిల్‌డెవల్‌పమెంట్ కేసుపై ప్రత్యేక దృష్టిపెట్టి అప్పటి అధికారుల ఇళ్లకుసీఐడీ అధికారులను పంపించినానా యాగీ చేయించారు తప్ప ఎక్కడా స్కామ్ జరిగినట్టు నిరూపించలేకపోయారు. ఈ మొత్తం వ్యవహారంలో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు ఎక్కడా నిరూపణ కాలేదు. అయినా బలమైన ఆధారాలు లభించాయని సీఐడీ అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో చంద్రబాబు నంద్యాల పర్యటనలో ఉన్నప్పుడు అర్ధరాత్రి సమయంలో అప్పటి సీఐడీ డీఐజీ కొల్లి రఘురామరెడ్డి బృందం వెళ్లి హైడ్రామా మధ్య ఆయన్ను అరెస్టు చేసింది. చంద్రబాబు వయసును కూడా పరిగణనలోకి తీసుకోకుండా దాదాపు 400కి.మీ.రోడ్డు మార్గంలో విజయవాడకు తీసుకువచ్చారు. కోర్టులో హాజరు పరిచి ఒక దొంగని తరలించినట్లు అర్ధరాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు. రాజమండ్రి జైలులో ఎన్ని ఇబ్బందులు పెట్టారో ప్రజలంతా చూసారు. 2019 లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 40 ఇంజనీరింగ్ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశారు. దాదాపు 4 లక్షల మందికి శిక్షణ ఇప్పించి 60 వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించారు. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కూడా ఆ కేంద్రాలను కొనసాగించింది. సీఐడీ చెప్పినట్లు ప్రభుత్వం చెల్లించిన డబ్బంతా తిరిగి చంద్రబాబుకే ఇస్తే ఆ కంపెనీలు నాలుగు లక్షల మందికి శిక్షణ ఇవ్వడం,60 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం ఎలా సాధ్యం అయింది. ప్రభుత్వం చెల్లించిన మొత్తం కంటే మూడు రెట్లు విలువైన శిక్షణా పరికరాలను ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉన్న శిక్షణా కేంద్రాలకు సరఫరా చేశారు. స్కిల్ ప్రాజెక్టు మొత్తం స్కామ్ అయితే శిక్షణా పరికరాలు ఎలా ఏర్పాటు అయ్యాయి? సీఐడీ అధికారులు మాత్రం శిక్షణ పొందిన విద్యార్థులు, ఉద్యోగాలు పొందినవారు, శిక్షణా కేంద్రాల్లో ఉన్న కోట్ల విలువైన పరికరాలను పరిగణం లోకి తీసుకోకుండా స్కిల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ద్వారా చేసిన చెల్లింపుల మీదే అబద్దాలు చెబుతూ అడ్డగోలుగా వాదనలు వినిపించి కోర్టులను తప్పుదారి పట్టించారు. చంద్రబాబును ఈ కేసులో ఇరికించి అరెస్టు చేయాలన్న కుట్రతో జగన్ సర్కార్ అనేకమంది అధికారులను పిలిచి స్టేట్‌మెంట్ నమోదు చేసింది. అందులో భాగంగానే ఐపీఎస్ పీవీ రమేశ్ నుంచి కూడా సీఐడీ 161 స్టేట్‌మెంట్ తీసుకుంది. దానికి ముందుగా ప్రశ్నావళిని ఆయనకు పంపించి సమాధానాలు రాసి పంపించాలని అధికారులు కోరారు. పీవీ రమేశ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ మొత్తాన్ని సీఐడీ అధికారులు మార్చేశారు. ఆయన చెప్పని విషయాలను సీఐడీ అధికారులు తాడేపల్లి డైరెక్షన్‌లో మార్చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను మాయం చేసి, తమ సొంత స్టేట్‌మెంట్‌నే కోర్టులకు సమర్పించారు. తాను ఇచ్చిన స్టేట్‌మెంట్ ద్వారా చంద్రబాబును అరెస్టు చేశారన్న విషయాన్ని పీవీ రమేశ్ ఆనాడే ఖండించడం జరిగింది. తప్పుడు పద్ధతుల్లో స్టేట్‌మెంట్ తారుమారు చేసి ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసేందుకుజగన్ రెడ్డి అవలంభించిన తప్పుడు పద్ధతులను ఇప్పుడు బయటకు తీసి కుట్ర పన్నిన అధికారాల పై కఠిన చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్‌అధికారి పీవీ రమేష్ కోరుతున్నారు. 2013–14లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిఆ కార్పొరేషనుఒక ఎండీని నియమించి,బడ్జెట్ కేటాయించారు. ఆ సమయంలో సీమెన్స్ ఇండియా వాళ్లు వచ్చి ఏపీలో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,000 కోట్లు పెట్టుబడులు పెడతామని చెప్పారు. సీఎస్ఆర్ నుంచి ఖర్చు చేస్తామన్నారు. నిర్వహణ ఖర్చుల కోసం మరో 10 శాతం మొత్తాన్ని బడ్జెట్ నుంచి ఖర్చు చేయాలి. ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం ఉంది. గవర్నర్ కూడా ఆమోదించారు. ఫైనాన్సు బిల్లు ఆమోదం పొందాక రూ.270 కోట్లు విడుదల చేశారు. ఇది పూర్తిగా చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం జరిగాయి. అన్ని చట్ట బద్దంగా నిబంధనల మేరకు జరిగితే ఇంకెక్కడ తప్పు జరిగినట్లు? అందుకే ఆ ఫైళ్ళు ఉంటే తమ కుట్రలు బయట పడతాయని ముందుగా ఫైళ్లు మాయం చేసి వాళ్ళు అనుకున్నట్లు చంద్రబాబును అరెస్టు చేసి 53 రోజులు వేధించారు. గత ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా ఫైళ్లు మాయం చెయ్యడం కూడా ఎలా సాధ్యం? స్కిల్ డెవలప్మెంట్ కేసు అక్రమం కాకపోతే ఫైళ్లు మాయం చేయాల్సిన అవసరం ఏమిటి? చంద్రబాబు ఏ తప్పు చెయ్యలేదని ఆయనకు అనుకూలంగా నిలిచే సాక్ష్యాలు ఆ మూడు శాఖల్లోని ఫైళ్లను, ఆ సాక్ష్యాలను ఒక్కసారిగా ఎలా మాయం అయ్యాయి? ఎవరు మాయం చేసారు? వంటి అనేక అంశాల పైనా విచారణ చేపట్టి .దొంగ సాక్ష్యాలను కోర్టుల ముందుంచి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసిన పాపాత్ములపైకఠిన చర్యలు తీసుకోవాలి. సమర్థవంతమైన, నిజాయితీ గల అధికారులతో విచారణ చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు కుట్ర కోణాన్ని నిగ్గు తేల్చాలి

# అదానీపై అమెరికా అభియోగాల సంగతేంటి?

■ అమెరికాలోని బ్రూక్లిన్ ఫెడరల్ కోర్టు అభియోగాలు ■ ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపణలు ■ అదానీని వివాదాలపై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనం
■ బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణ యత్నం
■ అదానీని అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షం డిమాండ్


డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912




భారతదేశంలో సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, సాగర్ ఆర్ అదానీ, వినీత్ ఎస్ జైన్ సహా ఏడుగురు $250 మిలియన్ల (రూ. 2,100 కోట్లు) లంచాన్ని అధికారులకు ఆఫర్ చేశారంటూ, అమెరికాలోని బ్రూక్లిన్‌లోని ఫెడరల్ కోర్టు అభియోగాలు మోపింది. పెట్టుబడిదార్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణ ప్రయత్నాలు చేసినట్లు ఆరోపించింది. నిందితులు యుఎస్ పెట్టుబడిదారులకు తప్పుడు ప్రకటనలు చేశారని, ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారని అభియోగపత్రంలో ఆరోపించారు. పరిచయం అవసరం లేని పేరు గౌతమ్ అదానీ. పేరును బ్రాండ్ లా మార్చుకున్న బిజినెస్ మ్యాన్. ప్రపంచ కుబేరుల జాబితాలో ఎప్పుడూ ఉండే అదానీని వివాదాలు ఎప్పుడు వెంటాడుతూనే ఉన్నా కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్ట్ దక్కించుకునేందుకు అదానీ మరో ఏడుగురితో కలిసి అధికారులకు లంచాలు ఆఫర్ చేసినట్లు అమెరికా ఎఫ్బీఐ చెబుతోంది. 20ఏళ్లలో 2 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 16వేల 700 కోట్లు లాభం వచ్చే సౌరశక్తి సరఫరా కాంట్రాక్ట్ ల కోసం వాళ్ళు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు రూ.265 మిలియన్ డాలర్లు అంటే 2వేల 29 కోట్లకు పైగా లంచాలు ఇవ్వజూపినట్లు అమెరికా ఎఫ్బీఐ అధికారులు గుర్తించారు. బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులు సేకరించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సోలార్ ప్రాజెక్ట్ లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు కూడా ఉండంతో.. ఆ దేశం ఎఫ్ బీఐ ద్వారా దర్యాప్తు చేస్తోంది. అదానీ గ్రీన్ ఎనర్జీలోనూ అక్రమ మార్గాల త్వారా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అరెస్ట్ వారెంట్ తో అదానీకి అమెరికా అదిరిపోయే షాక్ ఇచ్చింది. మరిప్పుడు ఏం జరగబోతోంది? ఆయన అరెస్ట్ అవుతారా? తన మీద తన కంపెనీ మీద కుట్ర చేశారని ఆరోపిస్తున్న అదానీ అమెరికా కోర్టుల్లో నెగ్గుకు రాగలరా? అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయం ఇప్పుడు స్పష్టత వచ్చింది, వెంటనే ఆయన్ను అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**ఆరోపణలు ఏమిటి? :** బుధవారం నాటి అభియోగాలు విదేశీ అవినీతి పద్ధతుల చట్టం, యుఎస్ లంచాల నిరోధక చట్టం ఉల్లంఘనలకు సంబంధించినవి. ప్రత్యేకించి, యుఎస్ ప్రాసిక్యూటర్లు అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ, సహచరుడు వినీత్ ఎస్ జైన్‌తో సహా అదానీ గ్రీన్ ఎనర్జీకి చెందిన మరో ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు, భారతీయ అధికారులకు ఫైనాన్స్, కాంట్రాక్టుల కోసం 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ లంచాలు ఇచ్చారని ఆరోపించారు. భారత ప్రభుత్వంతో సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్‌కి సంబంధించినది భారీగా అవకతవకలు పాల్పడ్డారని ఆరోపించారు. సుమారు 20 ఏళ్లలో పన్ను కాంట్రాక్టులు %వి%2 బిలియన్ల కంటే ఎక్కువ లాభాలను పొందుతాయని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అదానీ గ్రీన్ ఎనర్జీ కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనల ఆధారంగా అంతర్జాతీయ పెట్టుబడిదారుల నుండి %వి%3 బిలియన్లకు పైగా రుణాలు మరియు బాండ్లను సేకరించిందని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. లంచాల గురించి చర్చించడానికి అదానీ 2020 మరియు 2024 మధ్య భారత ప్రభుత్వ అధికారులతో వ్యక్తిగతంగా సమావేశాలు నిర్వహించారని ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. సాగర్ అదానీ, జైన్ లంచాల వివరాలను తమ ఫోన్‌లలో డాక్యుమెంట్ చేశారని, లంచం మొత్తాలను చూపించే పత్రాలను ఫోటో తీశారని ఆరోపించారు. ఐదుగురు అదానీ సహచరులు – సిరిల్ కాబనేస్, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్ మరియు రంజిత్ గుప్తా పై సంబంధిత నేరపూరిత కుట్రతో అభియోగాలు మోపారు. నిందితుల్లో కొందరు న్యాయాన్ని అడ్డుకునేందుకు కుట్ర పన్నారని న్యాయవాదులు చెబుతున్నారు. ఇమెయిల్‌లు ఇతర ఎలక్ట్రానిక్ మెటీరియల్‌లను తొలగించడానికి అంగీకరించడం ద్వారా సహచరులు సాక్ష్యాలను దాచిపెట్టారు. డిఓజె ప్రకారం, న్యూయార్క్‌లో యుఎస్ అధికారులతో సమావేశాల సందర్భంగా వారు పథకంలో తమ ప్రమేయాన్ని తప్పుగా ఖండించారు. ఈ సమావేశాలు ఎప్పుడు నిర్వహించబడ్డాయో డిఓజె వెల్లడించలేదు. నిందితులందరూ భారతీయ పౌరులు సింగపూర్‌లో నివసిస్తున్నారని అలాగే ఫ్రెంచ్–ఆస్ట్రేలియన్ పౌరుడు సిరిల్ కాబనేస్ మినహా భారతదేశంలో నివసిస్తున్నారు. మోడీ మద్దతుతో అదానీ లబ్ది పొందారని, గుజరాత్‌లో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అదానీ చౌక ధరలకు భూమిని కొనుగోలు చేశారని పలువురు ఆరోపించారు. అదానీకి అనుకూలంగా ఉన్న అవినీతి ఆరోపణలలో భారత ప్రభుత్వ సంస్థలు భాగస్వామిగా ఉన్నాయని కూడా కొందరు ఆరోపిస్తున్నారు. అదానీ "ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడు, అలాగే ప్రధానమంత్రి తరచుగా విదేశాలలో అదానీ వ్యాపారాలను ప్రోత్సహించేవారు.

నరేంద్ర మోడీ యొక్క ఎదుగుదల, అతని రాజకీయ జీవితాన్ని ట్రాక్ చేస్తే అలాగే అదానీ సమ్మేళనం యొక్క వ్యాపారాల పెరుగుదలను పరిశీలిస్తే, అదానీ మోడీ సామీప్యత మనం ఇంతకు ముందు చూసిన దానికంటే ఎక్కువ. వారు కవల సోదరులు లాంటి వారు. 2014లో, మోడీ ప్రధానిగా ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు అదానీకి చెందిన ప్రైవేట్ జెట్‌ను ఉపయోగించేవారు. ప్రస్తుతం, అదానీ గ్రూప్ బంగ్లాదేశ్‌లో అడ్డంకులను ఎదుర్కొంటోంది, అక్కడ అధికారులు మోడీ మిత్రపక్షం మాజీ అధ్యక్షురాలు షేక్ హసీనా హయాంలో అంగీకరించిన విద్యుత్ సరఫరా ఒప్పందాన్ని పరిశీలిస్తున్నారు.

హిండెన్‌బర్గ్ నివేదిక ఆన్‌లైన్‌లో విడుదలైన తర్వాత, అదానీ గ్రూప్ షేర్ల విలువ సుమారు %వి%112 బిలియన్లకు పడిపోయింది. బిలియనీర్ అదానీ ఫోర్బ్స్‌లో ప్రపంచంలోని మూడవ అత్యంత సంపన్న వ్యక్తి నుండి ఇప్పుడు 25వ స్థానానికి చేరుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి అదానీతో వ్యాపార సంబంధాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలపై విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మార్చి 2023లో, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం హిండెన్‌బర్గ్ నివేదికపై స్వతంత్ర విచారణను కూడా ఏర్పాటు చేసింది. ఆగస్ట్ 2024లో, హిండెన్‌బర్గ్ ఒక కొత్త నివేదికను విడుదల చేసింది, సెబీ ఛైర్‌వుమన్ మధాబి పూరీ బుచ్, అదానీపై లోతైన విచారణను నిరోధించే ప్రయోజనాల వైరుధ్యాన్ని కలిగి ఉన్నారని ఆరోపించారు. బుచ్ ఆమె భర్త, అదానీ గ్రూప్ ఉపయోగించిన ఆఫ్‌షోర్ నిధులను కూడా కలిగి ఉన్నారని నివేదిక ఆరోపించింది. ఈ ఆరోపణలను సెబీ చైర్ తోసిపుచ్చింది. అమెరికాలో బుధవారం నాటి నేరారోపణ అనేది ఆరోపణలకు సంబం ధించిన నోటిఫికేషన్ మాత్రమే, అంటే అదానీ అతని సహచరులు ఇప్పటికీ నిర్దోషులుగా భావించబడుతున్నారు. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, ప్రాసిక్యూటర్లు ఇప్పుడు ఆ వారెంట్లను విదేశీ చట్ట అమలుకు అప్పగించాలని యోచిస్తున్నారు. విచారణ కోసం నిందితులందరినీ అప్పగించేందుకు అమెరికా ప్రయత్నించవచ్చు, అయితే భారత ప్రభుత్వం దానిని అనుమతిస్తుం దో లేదో అస్పష్టంగా ఉంది. యుఎస్ భారతదేశం మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందం ప్రకారం, రెండు దేశాలలో ఒక సంవత్సరం కంటే ఎక్కువ జైలు శిక్ష విధించే అభియోగాల కోసం వారు అప్పగింతలు చేయవచ్చు. యుఎస్ లో విచారణ ఎప్పుడు మొదలవుతుందా లేదా అదానీ హాజరు కావాల్సి ఉంటుందా అనేది అస్పష్టంగా ఉంది. అదానీకి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ ప్రమేయం ఉండాలనుకుంటున్నారా లేదా అధ్యక్షుడిగా అతని అధికారాలు అతన్ని అనుమతిస్తాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. నవంబర్‌లో, అమెరికా ఎన్నికల తర్వాత, అదానీ పోస్ట్‌లో ట్రంప్‌ని గెలిపించినందుకు అభినందించారు. యుఎస్ ఇంధన ప్రాజె క్టులలో పది బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతానని కూడా హామీ ఇచ్చారు. అదానీ గ్రూప్‌పై వరుస ఆరోపణలను అమెరికా ఏకరువుపెడు తోంది. అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్, తమ కంపెనీల విలువను పెంచేందుకు అదానీ గ్రూప్ స్టాక్ ధరలను తారుమారు చేసి స్టాక్ మానిప్యులేషన్ పాల్పడింది. అదానీ గ్రూప్ రుణాలను దాచడానికి మరియు లాభాలను పెంచడానికి మోసపూరిత అకౌంటింగ్ పద్ధతులను ఉపయోగించిందని హిండెన్‌బర్గ్ కూడా ఆరోపించింది. ఇంధన కాంట్రాక్టులను పొందేందుకు భారత అధికారులకు265 మిలియన్ల లంచాలు చెల్లించినట్లు న్యాయవాదులు గౌతమ్ అదానీ మరియు ఇతరులపై అభియోగాలు మోపారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి నిగ్గు తేల్చాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


ఎందుకనో ఈ మధ్యకాలంలో నిండు నూరేళ్లు వర్థిల్లాల్సిన వివాహాలు, పెళ్లిళ్లు మూడు నాళ్ళ ముచ్చటగా మారి పెటాకులుగా మారుతున్న వైనం అత్యంత బాధాకరం. ముఖ్యంగా సెలబ్రిటీస్, ఉద్యోగస్థులలో ఎక్కువగా ఈ విడాకుల కేసులు తెరపైకి వస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. దీంతో ' మాంగల్యం తంతునా నేనా మమజీవన హేతునా ' అనే మాటకు అర్థం లేకుండా పోయింది. అదేమాదిరి నిండు నూరేళ్ల పంట పండాల్సిన వివాహాలు ఎందుకనో నిండు నూరేళ్ల మంటగా మారి పోతున్న దారుణ పరిస్థితులు నేటి సమాజంలో కోకోల్లాలు. దీని వెనుక వున్న ప్రదాన కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే ఇగో సమస్యలు,నేను నాది అనే అహం భావం, అక్రమ సంబందాలు, అధిపత్య ధోరణి,పరస్పర అవగాహన, సమన్వయం కోరవడటం,క్షణికావేశం, భేదాభిప్రాయాలు,నేను సంపాదనలో గొప్ప అంటే నేను సం పాదనలో గొప్ప అనే డాంబికాలు శృతిమించిపోయి కలకాలం చిలుక గోరింకలలా అన్యోన్యంగా సాగిపోవాల్సిన ఇరువురి భార్యభర్తల బంధం విడాకుల ఘట్టం అనే అర్థం పర్థం లేని నరకకూపంలోకి నెట్టి వేయబడుతుండటం ఈ సమాజానికి సంబం దించి అత్యంత దురదృష్టకరం. ఇది ఇలా ఉంటే గతంలోకి మనం ఒక్కసారి తొంగి చూసినట్లయితే అప్పటి కుటుంబాలలో వివాహ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉండేది. ఇరువురిలో ఎవరు తప్పు చేసిన భర్త గాని,భార్య గాని ఆ ఇంట్లోని పెద్దలు ఏదోలా సర్దుబాటు చేసి, వారిని బుజ్జగించి వారి దాంపత్య జీవితాన్ని నిలబెట్టేవారు. కానీ ప్రస్తుత కంప్యూటర్, యాంత్రిక యుగంలో పెద్దల మాట పెడచెవిన పెట్టే వారే ఎక్కువ. ఎప్పుడు చూసిన భార్య,భర్తల మధ్య కీచులాటలే,నిత్య సంఘర్షణలే,అవి ఒక్కొక్కసారి చిలికి చిలికి గాలి వానలా మారి అర్థాంతరంగా దాంపత్య జీవితం నీరుగారి

## మూడు నాళ్ల ముచ్చట కాస్త పెటాకులవుతున్నాయి

పోయి, కుప్ప కూలిపోయి ఎవరికీ వారే యమున తీరులా మారిపోతుండటం ఎంతైనా బాధాకరమైన విషయం. ఇంకా చెప్పుకుంటూ పోతే తాము ఇరువురు విడిపోతే తాము జన్మనిచ్చిన పిల్లల భవిష్యత్తు ఏమి కావాలి అనే ఇంగిత జ్ఞానం,వివేకం,ఏమాత్రం పరిణతి కూడా లేకుండా అత్యంత తొందరపాటుతో, ఆవేశంతో,మూర్ఖత్వంతో తమ వివాహ వ్యవస్థను ఉన్నఫలంగా విచ్ఛిన్నం చేసుకొని తమతోపాటు తమ పిల్లల జీవితాలను కూడా అశాంతి మయం చేయడంతో పాటు వారిని చెట్టుకొకరు,పుట్టకొకరుగా మార్చి వేసి వీరిరువురు చోద్యం చూస్తున్న తీరు అత్యంత శోచనీయమైన విషయం. ఒక్క సెలబ్రిటీస్, ఉద్యోగస్థులలోనే కాదు సాధారణ మానవాళి జీవితాలలో సైతం ఇలాంటి విడాకుల ఘట్టాలు నిత్యం నిరాటాంకంగా పొడచూపుతూనే వున్నాయి, అలాంటి సంఘటనలు ఎన్నో మరెన్నో ప్రత్యక్షంగా ప్రస్తుత సమాజంలో మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి కూడా అనే మాట అక్షర సత్యం.

ఏదిఏమైనా వివాహం జరిగే సమయంలో తాము ఇరువురు జీవితాంతం ఒకరినొకరం తోడుగా ఉంటాము అని పెళ్లితంతు కార్యక్రమానికి విచ్చేసిన ఇరువురి బంధువుల, పెద్దల మరియు పెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించే పురోహితుల సమక్షంలో ప్రమాణం చేసి మరీ ఇరువురు పెళ్లి పీటలు ఎక్కుతూ వుంటారు. అయితే ఆ ప్రమణానికి వారు సుదీర్ఘ కాలం కట్టుబడి ఉండటం అనేది నేటి తరం భార్య,భర్తలకు ఓ గగన కసుమంగా మారిపోతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఇలాంటి ఆనారోగ్య, అనాగరిక పంథాలో సాగిపోతున్న వివాహ వ్యవస్థ తీరుతెన్నులు ఈ మాజంలోని ప్రతి ఒక్కరిని తీవ్రంగా ఆలోచింపజేస్తున్నాయి. ఈ పెడధోరణి,ఈ వికృత ఆలోచన విధానం అనే అత్యంత చెడు పోకడలు ఎంతో పవిత్రమైన, అమూల్యమైన వివాహ వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా మార్చివేస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. అన్నింటికి మించి ఇటీవల కాలంలో ఏ దినపత్రిక,మ్యాగజైన్ తిరిగేసిన,తెరచి చూసిన తరచుగా ఎవరో ఒక సెలబ్రిటో,ఉద్యోగస్థుడో ఈ విడాకుల వైపు అడుగులు వేస్తున్న వార్తలే మనకు దర్శనం ఇస్తూ ఉంటాయి అనే మాట ఎవరు కాదనలేని ఓ నగ్న సత్యం కూడా. దీనికి పరిష్కారం ఒక్కటే మన ప్రభుత్వం వారు గాని,న్యాయ వ్యవస్థ వారు గాని ఈ విడాకుల పర్వానికి చెక్ పెట్టేలా,చరమగీతం పాడేలా, వారిరువురి ద్వారా జన్మపొందిన పిల్లల జీవితాలు నడి బజారున పడకుండా, వారు దిక్కుతోచని వారిగా మారకుండా, వారి ఉజ్వల భవిష్యత్ ను అగమ్యగోచర పరిస్థితులలోకి నెట్టి వేయబడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. వివాహ వ్యవస్థతన గుర్తింపును, పెద్దరికాన్ని ఎంత మాత్రం కోల్పోకుండా, అది నీరుగారిపోకుండా తన ప్రత్యేకతను మరో పది కాలాల పాటు కాపాడుకునే చర్యలకు అటు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వారు ఇటు న్యాయస్థానం వారు సత్వరమే ఓ యుద్ధ ప్రాతిపదికన నడుం బిగించాలి. ఇరువురి దాంపత్య జీవితం,వైవాహిక బంధం చిరకాలం వర్థిల్లాలి,విడాకుల పర్వానికి శాశ్వత ముగింపు పలకాలి!జైహింద్!మేరా భారత్ మహాన్.

# చైనాను మట్టి కరిపించిన భారత మహిళల హాకీ జట్టు!

సొంత గడ్డపై ఛాంపియన్ ఆటతీరును కనబరచిన భారత మహిళల హాకీ జట్టు ముచ్చటగా మూడోసారి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ను సొంతం చేసుకోవడం ఎంతైనా హర్షణీయం. గతంలో 2016,2023 లలో ఈ టైటిల్ ను దక్కించుకున్న భారత మహిళల హాకీ జట్టు ఒక అరుదైన గుర్తింపును తన పేర లిఖించుకున్నది. అదేమంటే దక్షిణ కోరియా తర్వాత వరుసగా రెండు సార్లు ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ నెగ్గిన రెండో జట్టుగా భారత మహిళల హాకీ జట్టు తన ప్రత్యేకతను,చాలా గొప్పగా చాటుకున్న తీరు ఎంతైనా అభినందనీయం. ముఖ్యంగా ఈ టోర్నీ ఆద్యంతం అత్యంత అద్భుతమైన ఆటతీరును కనబరచిన భారత మహిళల హాకీ జట్టు అదే ఆటతీరును పునరావృతం చేస్తూ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో సైతం పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత, ప్రపంచ ర్యాంకింగ్స్ లో 5వ స్థానంలో వున్న అత్యంత ప్రతిభావంతమైన,బలమైన ప్రత్యర్థి చైనా జట్టును తుది,అంతిమ పోరులో 1– 0 తేడాతో ఓడించడం అనేది నిజంగా భారత మహిళల హాకీ జట్టు యొక్క అపూర్వ ఘనతగా అభివర్ణించవచ్చు. ఇక లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ బెర్త్ లక్ష్యంగా ఇప్పటి నుంచే సన్నాహలు ప్రారంభించిన భారత మహిళల హాకీ జట్టు ఆ దిశగా విజయవంతంగా అడుగులు వేసిన తీరు మన భారత మహిళల హాకీ జట్టు సభ్యుల ప్రతిభా సామర్థ్యాలకు ఓ ప్రబల నిదర్శనం వంటిది. దీంతో ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఫలితాలు అందుకోలేకపోయినా మన భారత మహిళల హాకీ జట్టు ఆ చేదు అనుభవాన్ని మరచిపోయేలా ఎట్టకేలకు స్వదేశంలో తమ అమోఘ ప్రతిభా,శక్తి సామర్థ్యాలకు బాగా పదునుపెట్టి ఓ ఆఖండ,చిరస్మరణీయ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది అనే మాట సత్య దూరం కాదు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ క్రీడాకారిణి దీపిక తన అసాధారణ సత్తాను చాటి కేవలం ఏడు మ్యాచులలో 11గోల్స్ తో టాప్ స్కోరర్ గా నిలువడం భారత మహిళ హాకీ క్రీడకు ఎంతైనా ఒక గొప్ప శుభ పరిణామం వంటిది. అంతేకాదు భారత్ నుంచి ఏకంగా 9 మంది క్రీడాకారిణులు గోల్స్ చేసిన తీరు భారత మహిళల హాకీ యొక్క అధిపత్యానికి,టీం స్పిరిట్ కు ఓ మచ్చుతునక వంటిది కాక మరేమిటి? అంతేకాదు భారత మహిళల హాకీ జట్టు ఈ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఏకంగా రికార్డు స్థాయిలో 29 గోల్స్ చేయడమే కాదు, ప్రత్యర్థి జట్టుకు కేవలం 2 గోల్స్ మాత్రమే సమర్పించుకోవడం మన భారత హాకీ మహిళల జట్టు యొక్క ఒక గొప్ప ఘనతగా,గొప్పతనంగా అభివర్ణించవచ్చు.

ఏదిఏమైన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఆద్యంతం మన భారత మహిళల హాకీ జట్టు తన సంపూర్ణ అధిపత్యాన్ని చాటి చెబుతూ థాయిలాండ్,దక్షిణ కోరియా,జపాన్,చైనా వంటి అత్యంత బలమైన జట్లను చిత్తు చేసిన తీరు మన భారత మహిళల హాకీ జట్టు ఆత్మ విశ్వాసాన్ని ఆకాశమంతా ఎత్తుకు పెంచింది అనే మాట సత్య దూరం కాదు. ఏమైనా ఈ అపూర్వ విజయం అందించిన ఎనలేని స్ఫూర్తితో,నూతనోత్సహంతో మున్ముందు మరిన్ని టోర్నమెంట్ లలో మన భారత మహిళ హాకీ జట్టు విజయకేతనం ఎగురవేసి అంతర్జాతీయ హాకీ రంగంలో ఓ తారాజువ్వలా దూసుకుపోవాలని అశేష భారత హాకీ జట్టు క్రీడాభిమానులం అయిన మనమంతా మనసా,వాచ,కర్మణ, హృదయపూర్వకంగా కోరుకుందాం!జయ జయహో భారత మహిళల హాకీ జట్టు!

– బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660

# ఎఫ్బీఐ డిప్యూటీ డైరెక్టర్గా కాష్ పటేల్..?

వాషింగ్టన్ : అమెరికా అంతర్గత దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ డిప్యూటీ డైరెక్టర్గా ట్రంప్నకు అత్యంత విధేయుడు కాష్ పటేల్ ను నియమించే అవకాశం ఉంది. ఈవిషయాన్ని అక్కడి పత్రిక సీఎన్ఎన్ పేర్కొంది. ఇక మాజీ ఏజెంట్ మైక్ రోగర్ పేరు ఎఫ్బీఐ డైరెక్టర్గా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార సమయం నుంచే ప్రస్తుత డైరెక్టర్ క్రిస్టఫర్ వ్రేను తొలగించే అంశంపై ట్రంప్ కసరత్తు చేస్తున్నారు. దీంతో సెనెట్ ఆమోదముద్రను పొందగల అభ్యర్థి కోసం ఆయన గాలిస్తున్నారు. ఇప్పటికే అటార్నీ జనరల్గా తొలుత మాట్ గయిట్జ్ను ఎంపిక చేసి విమర్శల పాలయ్యారు. కాగా, గయిట్జ్ పదవిని తిరస్కరించడంతో.. ఫ్లోరిడాకు చెందిన పామ్ బోండిని ఎంపిక చేశారు.

భారతీయ మూలాలున్న కాష్ (కశ్యప్) పటేల్ మొదటినుంచి ట్రంప్నకు వీర విధేయుడు. ఆయన మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అజెండాకు పూర్తిగా మద్దతు పలికాడు. ఇక మైక్ రోగర్స్కు గతంలో ఎఫ్బీఐ స్పెషల్ ఏజెంట్గా పనిచేసిన అనుభవం ఉంది. ఇక మిషిగాన్ కాంగ్రెస్ సభ్యుడిగా కూడా చేశారు. తాజా ఎన్నికల్లో సెనెట్ స్థానానికి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.కాష్ పటేల్ కూడా ఎఫ్బీఐ డైరెక్టర్ పదవి కోసం బలంగా లాబీయింగ్ చేస్తున్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. తన రాజకీయ శత్రువులపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలంటే పటేల్ సరైన వ్యక్తి అని ట్రంప్ భావిస్తున్నట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. 2020లో కూడా ట్రంప్ అతడిని సీఐఏ డైరెక్టర్గా నియమించాలని చూసినా.. సాధ్యం కాలేదు. అప్పట్లో ట్రంప్ తన చివరి వారాల్లో ఎఫ్బీఐ డిప్యూటీ డైరెక్టర్గా కాష్ను నియమించాలని భావించారు.కశ్యప్ కుటుంబమూలాలు గుజరాత్లో ఉన్నాయి. అతడి తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. అతడి తండ్రి, ఉగాండాలో నియంత ఈదీ అమిన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలస వచ్చారు. న్యూయార్క్లోని గార్డెన్ సిటీ 1980లో కశ్యప్ పుట్టాడు. యూనివర్శిటీ ఆఫ్ రిచ్మాండ్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి.. యూనివర్శిటీ కాలేజ్ లండన్లో న్యాయవిద్యను పూర్తి చేశాడు.





# మహాయుతి Vs మహావికాస్ అఘాడీ

- దిగ్గజాల పోరులో విజేత ఎవరు? ● నేడు వెలువడనున్న మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ● విజేత ఎవరని సర్వత్రా ఉత్కంఠ

ముంబై : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. వీటితోపాటు నాందేడ్ లోక్సభ స్థానానికి జరిగిన ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు కూడా శనివారమే జరగనుంది. ఓట్ల లెక్కింపు కోసం మహారాష్ట్రవ్యాప్తంగా 288 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు 288 మంది పరిశీలకులను ఈసీ నియమించింది. ఉదయం 8 గంటలకు కౌటింగ్ ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించి తర్వాత ఈవీఎం ఓట్లను లెక్కించనున్నారు. నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని చేయాల్సి ఉంది.

**మూడు అంచెల భద్రత :** కౌంటింగ్ సజావుగా సాగేందుకు కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సెంట్రల్ భద్రత బలగాలు, రాష్ట్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్, రాష్ట్ర పోలీసులను మోహరించినట్లు వెల్లడించారు. స్ట్రాంగ్రూమ్లలో ఈవీఎంలు సీసీటీవీ నిఘాలో ఉన్నాయని, వాటి ఫుటేజీని అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్రూమ్లను తెరవనున్నట్లు చెప్పారు. ముంబయిలో 36 కౌంటింగ్ కేంద్రాలకు 300 మీటర్ల దూరం వరకు ప్రజలు గుమిగూడడాన్ని పోలీసులు నిషేధించారు. నవంబర్ 24 అర్ధరాత్రి వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని తెలిపారు.

**గెలుపెవరిదో? :** మహారాష్ట్రలో నవంబర్ 20న 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 66.05 శాతం పోలింగ్ నమోదైంది. అదే రోజు నాందేడ్ లోక్సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో 67.81 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 149, శివసేన శిందే పార్టీ 81, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 101, శివసేన-యూబీటీ 95, ఎన్సీపీ-ఎస్పీ 86 స్థానాల్లో బరిలోకి దిగాయి. మహారాష్ట్రలో అధికారం చేపట్టడానికి 145 స్థానాల్లో విజయం సాధించాల్సి ఉంది. అయితేమహారాష్ట్ర??లో గెలుపుపై ఎన్డీఏ, ఇండియా కూటములు ధీమాతో ఉన్నాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా కుల గణన, రిజర్వేషన్లు, రైతుల పంటలకు మద్దతు ధర, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు నిలువగా.. ఝార?ండ్ ఎన్నికల్లో అక్రమ చొరబాట్లు, రిజర్వేషన్లు, జేఎంఎం అవినీతి, రైతుల పంటలకు మద్దతు ధరలు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల వంటివి ప్రధాన అంశాలుగా నిలిచాయి. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 145 సీట్లు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలో భాగంగా బీజేపీ (149), ఏక్ నాథ్ షిండే శివసేన (81), అజిత్ పవార్ ఎన్సీపీ (59) స్థానాల్లో పోటీ చేశాయి. మహా వికాస్ అఘాడి కూటమిలో భాగంగా కాంగ్రెస్ (101), ఉద్ధవ్ ఠాక్రే శివసేన (95), శరద్ పవార్ ఎన్సీపీ (86) స్థానాల్లో బరిలోకి దిగాయి. మహారాష్ట్ర ఎన్నికల బరిలో బీఎస్పీ 237 మందిని దింపగా.. ఎంఐఎం 17 మందిని పోటీలో నిలిపింది. 156 అసెంబ్లీ స్థానాల్లో వివిధ పార్టీలకు చెందిన రెబల్ అభ్యర్థులు పోటీ చేశారు.

**కాంగ్రెస్ అలర్ట్ :** మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడికానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కీలక చర్యలు తీసుకుంది. ఎన్నికల అనంతర పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా పరిశీలకులను నియమించింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అశోక్ గహ్లోత్, భూపేశ్ బఘేల్, డాక్టర్ జి.పరమేశ్వరను మహారాష్ట్ర ఏఐసీసీ పరిశీలకులుగా నియమించింది. తారిఖ్ అన్వర్, మల్లు భట్టివిక్రమార్క, కృష్ణ అల్లవూరును ఝార?ండ్కు ఏఐసీసీ పరిశీలకులుగా పంపింది.

**మహయుతి గెలిస్తే, కౌన్ బనేగా సీఎం..? :** మహా వికాస్ అఘాడీ, క్యాంప్ పాలిటిక్స్కు తెర లేపితే.. మహాయుతిలో సీఎం కుర్చీ కోసం కుస్తీ మొదలైంది. మహయుతి గెలిస్తే, కౌన్ బనేగా మహారాష్ట్ర సీఎం అంటే.. శివసేన నుంచి ప్రస్తుత సీఎం ఏక్నాథ్ షిండే రేసులో ఉన్నారు. ఇక బీజేపీ నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా సీఎం కుర్చీలో కర్చీఫ్ వేస్తున్నారు. ఇక తక్కువ స్థానాల్లో పోటీ చేసినా, సీఎం రేసులో తానూ ఉన్నానంటున్నారు ప్రజెంట్ డిప్యూటీ సీఎం, ఎన్సీపీ నేత అజిత్ పవార్.

మహారాష్ట్రలో క్యాంప్ పాలిటిక్స్కు ఎందుకు తెర లేచింది అంటే మహాయుతి, మహా వికాస్ అఘాడీ మధ్య చాలా గట్టి పోరు జరిగిందంటున్నాయి ఎగ్జిట్ పోల్స్. ఏ కూటమి గెలిచినా స్వల్ప మెజారిటీనే ఉంటుందన్నాయి ఎగ్జిట్ పోల్స్.

జార?ండ్?లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ జరిగింది. ఇండియా కూటమిలో భాగంగా జేఎంఎం (43), కాంగ్రెస్ (30), ఆర్జేడీ (6), సీపీఐఎంఎల్(2) స్థానాల్లో పోటీ చేశాయి. ఎన్డీఏ కూటమిలో భాగంగా బీజేపీ (68), ఏజేఎస్యూ ఆల్ ఝార?ండ్ స్టూడెంట్ యూనియన్ (10), జేడీయూ (2), లోక్ జన శక్తి (1) స్థానంలో బరిలో నిలిచాయి. జార?ండ్?లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 42 స్థానాలు. జార?ండ్?లో గెలుపుపై ఎన్డీఏ, ఇండియా కూటములు ధీమాగా ఉన్నాయి. ఎన్నికల తర్వాత వెలువడిన ఎగ్జాట్ పోల్స్ మాత్రం జార?ండ్?లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి పట్టాం కట్టాయి.

# ముప్పు ముంచుకొస్తోంది..

- విమర్శలకు ఇది సమయం కాదు
- ఉత్తర భారతదేశంలో ఆందోళన కలిగిస్తున్న వాయుకాలుష్యం
- ఇది జాతీయ అత్యవసర పరిస్థితే
- లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



డిల్లీ: ఉత్తర భారతదేశంలో ఆందోళన కలిగిస్తోన్న వాయుకాలుష్యం .. జాతీయ అత్యవసర పరిస్థితేనని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనాలని సహచర ఎంపీలకు పిలుపునిచ్చారు. వాయు కాలుష్యం రూపంలో ముప్పు ముంచుకొస్తోందని, దానిని ఎదుర్కొనేందుకు సమష్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు ఇండియా గేట్ వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి మాట్లాడిన వీడియోను రాహుల్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

"వాయు కాలుష్యానికి సామాన్య ప్రజలే ఎక్కువగా ప్రభావితులవుతున్నారు. చాలా మంది చిన్నారులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉత్తరభారతంలో నెలకొన్న తాజా పరిస్థితుల వల్ల పర్యాటకం బాగా పడిపోయింది. విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని రాహుల్ పేర్కొన్నారు. కాలుష్య మేఘాలు వందలాది కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్నాయన్న రాహుల్.. వాటిని తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.దీని కోసం ప్రభుత్వంతోపాటు పలు సంస్థలు, ప్రజలు, నిపుణులు అందరూ కలిసి ముందడుగు వేయాలన్నారు. రాజకీయ విమర్శలు చేసుకునేందుకు ఇది తగిన సమయం కాదన్న ఆయన.. అందరూ కలిసి పరిష్కార మార్గాలను కనుక్కోవాలని సూచించారు. దీని కోసం పార్లమెంట్ సమావేశాలను వేదికగా మలచుకోవాలన్నారు. శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు జరగనున్న సంగతి తెలిసిందే.



డిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , అగ్రనేత రాహుల్ గాంధీ కి శుక్రవారం రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు అందాయి. తనపై చేసిన ఆరోపణలకు గానూ భాజపా నేత వినోద్ తావ్డే వాటిని పంపారు. ఆ

# వెంటనే క్షమాపణ చెప్పాలి

- ఖర్గే, రాహుల్కు బిజేపి రూ.100కోట్ల పరువునష్టం నోటీసులు

నోటీసుల్లో వారితో పాటు సుప్రియా శ్రీనేట్ పేరు కూడా ఉంది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల ముందు అధికార, ప్రతిపక్షాల మధ్య హైడ్రామా నడిచిన సంగతి తెలిసిందే. పాల్ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్లో భాజపా నేతలు డబ్బులు పంచుతున్నారని అప్పుడు ప్రాంతీయ బహుజన్ వికాస్ అఘాడీ పార్టీ ఆరోపించింది. నాలసోపరా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న భాజపా అభ్యర్థి రాజన్ నాయక్కు ఓటు వేయాలని కోరుతూ భాజపా ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వినోద్ తావ్డే , మరికొందరు నాయకులు ప్రజలకు డబ్బు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొంది.దానికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. "ఎన్నికలను ప్రభావితం చేయడానికి భాజపా డబ్బులు పంచుతోంది. పార్టీ అధినేతలు కూడా ఇందులో పాల్గొంటున్నారు. వీరిపై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలి" అంటూ రాసుకొచ్చింది. అయితే ఆరోపణలను భాజపా, తావ్డే ఖండించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేతలకు నేడు పరువునష్టం నోటీసులు అందాయి.

"ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను.. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అలాంటి చర్యలకు ఎన్నడూ పాల్పడలేదు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నేతలు నా పరువుకు భంగం కలిగించాలని అనుకున్నారు. పార్టీని దెబ్బతీయాలనుకున్నారు. వారు నాకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాలి. అందుకోసమే ఈ నోటీసులు పంపాను" అని తావ్డే మీడియాకు వెల్లడించారు.

# భారత్ ఆగ్రహంతో వెనక్కి తగ్గిన కెనడా



న్యూఢిల్లీ : కెనడా ప్రభుత్వం భారత్ పై చేసేవన్నీ అసత్య ఆరోపణలేనని మరోసారి రుజువైంది. ఖలీస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు ప్లాన్ చేసిన విషయం భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జయశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కు తెలుసంటూ.. కెనడాకు చెందిన 'గ్లో అండ్ మెయిల్' వార్తా పత్రిక పేర్కొంది. ఈ విషయాన్ని కెనడా సీనియర్ జాతీయ భద్రతా అధికారి ఒకరు చెప్పినట్లు ఆ కథనంలో పేర్కొనడం గమనార్హం. దీంతో భారత్ ప్రభుత్వం కెనడా తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి అర్థంలేని కథనాలతో రెండు దేశాల మధ్య మరింత ఉద్రిక్తతలు పెంచొద్దని, కెనడా ప్రభుత్వ వర్గాలను ఉద్దేశిస్తూ వెలువడిన ఇలాంటి వార్తలపై కెనడా ప్రభుత్వం ఖచ్చితంగా జవాబు ఇవ్వాలని భారత్ హెచ్చరించింది. భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా ప్రభుత్వం.. నిజ్జర్ హత్య కేసు కుట్రలో ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి పేర్లను ప్రస్తావించలేదని, వార్తాపత్రికలో వచ్చిన కథనాలు అవాస్తమేనని కెనడా ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కెనడా ప్రభుత్వం ఈ కేసులో భారతీయ అధికారులను నేరుగా దోషులుగా చూపే ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేవని స్పష్టం చేసింది. దీనికి భిన్నంగా ఎలాంటి కథనాలు ప్రచురితమైన అవన్నీ ఊహాజనితం, అవాస్తవమేనని కెనడా సర్కార్ తమ ప్రకటనలో వెల్లడించింది.

గత సంవత్సరం నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వం ఏజెంట్లకు సంబంధం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన తరువాత రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. నిజ్జర్ హత్య జరిగినప్పటి నుంచి కెనడా ప్రభుత్వం భారత్ ప్రభుత్వంపై, మోదీపై తప్పుడు ఆరోపణలు చేస్తూనే ఉంది. అయితే, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వ్యాఖ్యలను భారత్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకున్నట్లు ట్రూడో ప్రకటించారు. కేవలం నిఘా సమాచారం ఆధారంగా భారత్ పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు తమ వద్ద లేవని జస్టిన్ ట్రూడో అంగీకరించాడు.

# 'మూడో ప్రపంచ యుద్ధం మొదలైనట్లే'

- ఉక్రెయిన్ సైనిక మాజీ కమాండర్-ఇన్-చీఫ్



మాస్కో: ఉక్రెయిన్-రష్యా మధ్య క్షిపణి ప్రయోగాలతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అటు ఉక్రెయిన్కు మద్దతిస్తోన్న అమెరికా, ఇటు రష్యా దూకుడు చర్యలతో సంక్షోభం మరింత ముదిరే ప్రమాదం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్కు చెందిన ఓ మాజీ కమాండర్-ఇన్-చీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజా పరిణామాలను చూస్తుంటే మూడో ప్రపంచ యుద్ధం ఇప్పటికే మొదలైనట్లు భావిస్తున్నానని అన్నారు. తాజా సంక్షోభంలో రష్యా మిత్రదేశాలు పాల్గొనడం ఇదే విషయాన్ని సూచిస్తోందన్నారు.

"ఉత్తర కొరియాకు చెందిన సైనికులు ఉక్రెయిన్పై పోరాడుతున్నారు. ఇరాన్ రూపొందించిన ఆయుధ సామగ్రితో (డ్రోన్లతో) ఉక్రెయిన్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఉత్తర కొరియా దళాలు, చైనా ఆయుధాలు ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని ఉక్రెయిన్ మాజీ కమాండర్-ఇన్- చీఫ్ వాలెరీ జలుజ్నీ పేర్కొన్నారు. బ్రిటన్లో ఉక్రెయిన్ రాయబారిగా ఉన్న ఆయన.. ఓ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ విధంగా మాట్లాడారు.

ఇటువంటి తరుణంలో 2024లో మూడో ప్రపంచ యుద్ధం మొదలైందనే మనం విశ్వసించవచ్చని జలుజ్నీ అభిప్రాయపడ్డారు. తాజా సంక్షోభం మరింత విస్తరించకుండా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని ఉక్రెయిన్ మిత్రదేశాలకు విజ్ఞప్తి చేశారు. దీన్ని ఇక్కడితో ఆపడం సాధ్యమేనని, కానీ..కొన్ని కారణాల వల్ల తమ భాగస్వామ్యపక్షాలు దీనిని అర్థం చేసుకోవడం లేదన్నారు. ఉక్రెయిన్కు ఇప్పటికే అనేక మంది శత్రువులు ఉన్నారన్న మాట వాస్తవమన్నారు.



డిల్లీ : మరికొన్ని నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. మరోసారి ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు బయటికి వచ్చింది. ఈ ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి.. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం పాలసీ కేసులో ట్రయల్ కోర్టు విచారణపై స్టే విధించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్

# స్టే ఇవ్వలేం - తేల్చి చెప్పిన ఢిల్లీ హై కోర్టు

- ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్కు మరో షాక్ ● అసెంబ్లీ ఎన్నికల ముందు కీలక పరిణామం

పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈడీ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. కేజ్రీవాల్ను విచారించేందుకు అనుమతి లభించిందని.. సంబంధిత అఫిడవిట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు.తనపై జరుగుతున్న విచారణను నిలిపివేయాలంటూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రీ నేతృత్వంలోని ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణ జరిపింది. మద్యం పాలసీ కేసు సంబంధించి ట్రయల్ కోర్టు ప్రొసీడింగ్స్ను నిలిపివేయాలని తన పిటిషన్లో కేజ్రీవాల్ పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్ పిటిషన్ను కొట్టి వేసింది. అయితే ఇదే ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్పై దాఖలు చేసిన ఛార్జీషీట్పై స్పందించాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడీని కోరింది. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తాజాగా ఈడీ మరిన్ని ఆధారాలను సేకరించింది. ఆ ఆధారాలకు అనుగుణంగా కేజ్రీవాల్ను విచారణ చేపట్టాలని కోరుతూ ట్రయల్ కోర్టులో ఛార్జీషీట్ను కూడా ఈడీ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలోనే ఈడీ దాఖలు చేసిన ఛార్జీషీట్ను ట్రయల్ కోర్టు పరిశీలించి.. కేజ్రీవాల్పై తదుపరి చర్యలు తీసుకునేందుకు ఈడీకి అనుమతులు ఇచ్చింది. ట్రయల్ కోర్టు అనుమతులు ఇచ్చిన తర్వాత కేజ్రీవాల్కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఢిల్లీ మద్యం కేసులో ట్రయల్ కోర్టులో విచారణకు కేజ్రీవాల్ హాజరు కావాలని ఆ సమన్లలో స్పష్టం చేసింది. అయితే పలుమార్లు ఈడీ అధికారులు సమన్లు జారీచేసినా కేజ్రీవాల్ మాత్రం స్పందించలేదు.

ఇదే సమయంలో ట్రయల్ కోర్టు విచారణపై స్టే విధించాలని కోరుతూ కేజ్రీవాల్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. దానిపై గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు.. ట్రయల్ కోర్టు విచారణపై స్టే విధించలేమని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్పై తదుపరి విచారణను డిసెంబర్ 20వ తేదీకి వాయిదా వేసింది.

# దేశ రక్షణలో ఏ శక్తీ నన్ను అడ్డుకోలేదు

## అన్ని మార్గాల్లోను పోరాటం చేస్తా

## ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు



జెరూసలెం: గాజాలో యుద్ధ నేరాలు, అమానుష చర్యలకు సంబంధించి తనపై అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్టు వారెంట్ జారీ చేయడాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండించారు. దేశాన్ని రక్షించకుండా తనను ఏ శక్తీ ఆపలేదని పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ రక్షణకు వ్యతిరేకంగా తీసుకున్న ఏ నిర్ణయమైనా తనను నిలువరించలేదని, అన్ని మార్గాల్లోనూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిడులు ఎదురైనా.. తలొగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడినట్లు అంతర్జాతీయ న్యాయస్థానం ఆరోపిస్తోందని, అయితే, ఇజ్రాయెల్తో పాటు ప్రపంచ వ్యాప్తంగా పలువురు వ్యక్తులపై జరిగిన భయంకరమైన నేరాలు న్యాయస్థానానికి కనిపించలేదా? అని ప్రశ్నించారు. మానవాళికి రక్షణ కల్పించేందుకు ఏర్పాటైన ప్రపంచ న్యాయస్థానం.. ఇవాళ మానవాళికే శత్రువుగా మారిందని విమర్శించారు. న్యాయస్థానం చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవన్నారు.బెంజమిన్ నెతన్యాహుపై అంతర్జాతీయ నేర న్యాయస్థానం అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయనతో పాటు రక్షణశాఖ మాజీ మంత్రి యోవ్ గ్యాలంట్, ఉగ్రసంస్థ హమాస్ నేతలు మహ్మద్ డెయిఫ్, యహ్యా సిన్వర్, ఇస్మాయిల్ హనియెహ్ పైనా ఇవి జారీ అయ్యాయి. నెతన్యాహు, గ్యాలంట్లు.. గాజాలో హత్యలు, హింస, అమానవీయ చర్యలతోపాటు ఆకలిచావుల వంటి యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఐసీసీ ఆరోపిస్తోంది.

# ఉక్రెయిన్ యుద్ధంలో కొరియా సైనికులు..

- కిమ్ కు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ● ఇటీవల కొన్ని పక్షులు, జంతువులను ఉ.కొరియా కు గిఫ్ట్ గా ఇచ్చిన పుతిన్



కొరియా: ఉక్రెయిన్తో జరుగుతోన్న యుద్ధంలో తన సైనికులను పంపి ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు సహకరిస్తున్నారు. ఆయనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఉ.కొరియాకు యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా చేశారని దక్షిణకొరియాకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై వెయ్యి రోజులు దాటింది. కానీ ఇంతవరకు ముగింపుఛాయలు కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే.. ఉద్రిక్తతలు ఎక్కువ అవుతున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉ.కొరియా 10 వేలమందికి పైగా సైనికులను పంపిందని అమెరికా, ద.కొరియా వెల్లడించాయి. అందుకు ప్రతిగా కిమ్కు పుతిన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందుతుందా..? అని అమెరికా దాని మిత్రదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ తరుణంలో యాంటీ ఎయిర్ మిస్సైల్స్ అందినట్లు ద.కొరియా నేషనల్ సెక్యూరిటీ డైరెక్టర్ షిన్ వోన్సిక్ మీడియాకు వెల్లడించారు. అలాగే వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందుతోందని చెప్పారు. అణ్వాయుధాలు, క్షిపణులకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతను కూడా రష్యా.. కొరియాకు బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని సియోల్, వాషింగ్టన్ ఆందోళన వ్యక్తంచేశాయి.

ఇదిలాఉంటే.. ఉ.కొరియాకు ఇటీవల రష్యా మరికొన్ని గిఫ్ట్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎలుగుబంట్లు, ఒక ఆఫ్రికన్ సింహం, బాతులు సహా వివిధ రకాల పక్షులు, జంతువులను అందించింది. కొరియా ప్రజలకు పుతిన్ ఇచ్చిన గిఫ్ట్ అంటూ ఈ చర్యను రష్యా అభివర్ణించింది. దీనికి సంబంధించి చిత్రాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి.

రష్యా, ఉ.కొరియా బంధం రోజురోజుకూ బలోపేతం అవుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు దేశాలు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తరకొరియా మీడియా ఇటీవల వెల్లడించింది. ఈ ఏడాది రష్యాలో కిమ్ . ఉత్తర కొరియాలో పుతి పర్యటించిన సంగతి తెలిసిందే. 24ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకొనే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు.

# మణిపుర్ హింస.. ఇప్పటివరకు 258 మంది మృతి



ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నర కాలంగా అట్టుడుకుతోన్న మణిపుర్లో .. ఇటీవల మళ్లీ హింస చోటుచేసుకుంది. ఈ క్రమంలో గతేడాది మే నుంచి ఇప్పటివరకు 258 మంది ప్రాణాలు కోల్పోయినట్లు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ వెల్లడించారు. ఇందులో మిలిటెంట్లు కూడా ఉన్నారని చెప్పారు. తాజా హింసాత్మక ఘటనల నేపథ్యంలో భారీ స్థాయిలో కేంద్ర బలగాలు రాష్ట్రానికి రానున్నాయని చెప్పారు.

మణిపుర్లో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్న వేళ భారీ స్థాయిలో భద్రతా సిబ్బందిని కేంద్రం మోహరించింది. ఇప్పటికే దాదాపు 198 కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఉన్నాయని.. మరో 90 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలు రాష్ట్రానికి రానున్నట్లు కుల్దీప్ సింగ్ వెల్లడించారు. రాష్ట్రంలో భద్రతను సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధుల నివాసాలపై జరిగిన దాడులకు సంబంధించి 32 మందిని అరెస్టు చేశామన్నారు. దాదాపు 3వేల ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

# ఛత్తీస్గడ్లో భారీ ఎన్కౌంటర్

- కిమ్ కు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ● ఇటీవల కొన్ని పక్షులు, జంతువులను ఉ.కొరియా కు గిఫ్ట్ గా ఇచ్చిన పుతిన్



రాయ్పూర్ : ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు- మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు చోటు చేసుకుంది. సుమారు 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. సుక్మా జిల్లా కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని బజ్జి అటవీ ప్రాంతంలో ఈఎన్కౌంటర్ జరిగింది. కాగా, ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలను భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఇక, ఘటన స్థలానికి అదనపు బలగాలు భారీగా మోహరిస్తున్నాయి. అయితే, ఒడిశా సరిహద్దుల నుంచి ఛత్తీస్గఢ్లోకి మావోయిస్టులు ప్రవేశించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. సౌత్ సుక్మా ప్రాంతంలో డీఆర్జీ బృందం శుక్రవారం తెల్లవారు జామున గాలింపు చేపట్టింది. దండకారణ్యంలో మావోలు నక్కిన ప్రాంతాన్ని గుర్తించి చుట్టుముట్టేశారు. భద్రతా బలగాలను చూసి నక్సల్స్ వారిపై కాల్పులు జరిపగా.. అలర్టైన భద్రతా సిబ్బంది ఎదురు కాల్పులకు దిగింది. ఇప్పటి వరకు పది మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలంలో ఐఎన్ఎస్ఏఎస్, ఏకే -47, ఎస్ఎల్ఆర్ సహా పలు ఆయుధాలను హస్తగతం చేసుకున్నట్లు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టుల అగ్రనాయకులు ఉన్నట్లు సమాచారం.అలాగే, ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది. సుక్మా జిల్లాలోని బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరాజుగూడ, దంతేస్పురం, నాగారం, భండార్ పదర్ గ్రామాల అటవీ-కొండల్లో డీఆర్జీ బృందం, నక్సలైట్ల ఎన్కౌంటర్ కొనసాగుతోంది.

# సూర్య సినిమా

## 'బచ్చల మల్లి' మెస్మరైజింగ్ మెలోడీ



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం హై-ఆక్టేన్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ గా వుండబోతోంది. బచ్చల మల్లిని డిసెంబర్ 20న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇటీవల ప్రకటించారు. అన్ స్టాపబుల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ మూవీ సెకండ్ సింగిల్- అదే నేను అసలు లేను సాంగ్‌ని లాంచ్ చేశారు. అద్భుతమైన ట్రాక్స్‌ని అందించే స్టార్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్, బచ్చల మల్లిలో అల్లరి నరేష్, అమృత అయ్యర్ మధ్య బాండింగ్‌ని అందంగా ప్రజెంట్ చేసే మెలోడీని కంపోజ్ చేశారు. అల్లరి నరేష్, ఒకప్పుడు రగ్గడ్‌గా ఉండే వ్యక్తి, అమృత అయ్యర్ తో సోల్ ఫుల్ జర్నీతో తన క్యారెక్టర్‌లో వచ్చే మార్పును సాంగ్ చాలా బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేస్తోంది.

## కన్నప్పలో గంభీరంగా మహాదేవ శాస్త్రి



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున రూపొందుతోంది కన్నప్ప మూవీ. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అన్ని అప్ డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ దిగ్గజం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కన్నప్ప నుంచి మంచు మోహన్ బాబు లుక్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ద్వారా కన్నప్ప సినిమాలో మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు కనిపించనున్నారని స్పష్టం చేశారు. తాజాగా వదిలిన పోస్టర్ లో.. మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు గంభీరమైన లుక్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వదిలిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా వదిలిన మోహన్ బాబు పోస్టర్ బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్ లో ఉండనుందా? అనే క్యూరియాసిటీ నెలకొల్పింది. కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుందని, భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించబోతున్నామని ఇప్పటికే మోహన్ బాబు చెప్పడం.. అందుకు తగ్గట్టుగా కొత్త పోస్టర్స్ వదులుతుండటం కన్నప్పపై ఓ రేంజ్ అంచనాలు క్రియేట్ చేస్తోంది.

## 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో రానా దగ్గుబాటి



ది రానా దగ్గుబాటి షో యొక్క మొదటి ఎపిసోడ్‌ను ప్రీమియర్ చేయడంతో పాటు క్రియేటర్, హోస్ట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్ రానా దగ్గుబాటితో ఎంటర్ టైనింగ్ ఇంటరాక్షన్, ప్రైమ్ వీడియో అన్ స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్ ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను అందు కుంది. ప్రైమ్ వీడియోలో ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లతో రానా దగ్గుబాటి షో నవంబర్ 23న భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు స్ట్రీం కానుంది."రానా దగ్గుబాటి షో 55వ ఎడిషన్‌లో ప్రతిష్టాత్మక ఐఎఫ్ఎఫ్ఐలో ప్రేక్షకుల ముందు ప్రదర్శించబడుతుందని ఎప్పుడూ ఊహించలేదు. మేము సెలబ్రిటీలు, అభిమానుల మధ్య స్క్రీన్‌ను తీసివేసి టాక్ షో ఫార్మాట్‌ని మార్చాము. ప్రైమ్ వీడియోకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను, నవంబర్ 23న షో ప్రారంభించినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల కోసం ఎదురుచూస్తున్నాను" అని రానా అన్నారు షో హోస్ట్, క్రియేటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి.

## "హరికథ" ట్రైలర్ విడుదల, డిసెంబర్ 13నుంచి స్ట్రీమింగ్



సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్ గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ "హరికథ" సిరీస్ కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 13 నుంచి "హరికథ" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. "హరికథ" సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ధర్మం నశించి, అధర్మం పెరిగినప్పుడు తాను మళ్లీ పుడతానని, ధర్మాన్ని స్థాపిస్తానని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు.. పరశురాముడు, నరసింహుడు, వామనమూర్తి.. ఇలా శ్రీవిష్ణు అవతారాల రూపంలో ఊరిలో నేరస్తులను శిక్షిస్తుంటాడో అపరిచిత వ్యక్తి.

## విష్ణు మంచు పుట్టిన రోజు..
## కన్నప్ప టీం బెస్ట్ విషెస్



మంచు మోహన్‌బాబు తనయుడు, టాలీవుడ్ డైనమిక్ హీరో విష్ణు మంచు నేడు (నవంబర్ 23) తన 43వ పుట్టిన రోజును జరుపుకుంటున్నారు. సెలబ్రిటీ కిడ్‌గా ఇండస్ట్రీ గడప తొక్కిన ఆయన ఎన్నో విలక్షణ పాత్రలు పోషించి తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంగాక, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష పీఠం దక్కించుకున్నారు. విష్ణు మంచు బర్త్ డే సందర్భంగా సినీ లోకంతో పాటు పలువురు టాలీవుడ్ ప్రముఖులు, కన్నప్ప మూవీ యూనిట్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెబు తున్నారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా 1985లో రగిలే గుండెలు సినిమాతో కెమెరా ముందుకొచ్చి విష్ణు మంచు.. చాలా ఏళ్ల తర్వాత 2003లో విష్ణు సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. ఈ సినిమాకు గాను ఫిలిం ఫేర్ బెస్ట్ మేల్ డెబ్యూటాంట్ అవార్డు దక్కించుకున్నారు.

## డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ "కిల్లర్" పూర్వాజ్



"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ నుంచి పూర్వాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. "కిల్లర్" మూవీలో పూర్వాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ కొత్తగా ఉండి ఆకట్టుకుంటోంది. చేతిలో రివాల్వర్ తో పూర్వాజ్ కనిపిస్తున్నారు. రిలీజ్ చేస్తున్న ప్రతి పోస్టర్ తో "కిల్లర్" మూవీ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది.

## దిశా మళ్ళీ మోసపోయిందా?



బాలీవుడ్‌లో అతితక్కువ కాలంలో భారీ ఫాలోయింగ్ సంపాదిం చుకున్న భామ దిశాపటానీ. భారీ పాన్ ఇండియా చిత్రాలలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కల్కి 2898 ఏడి లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ లో నటించిన దిశా ఇటీవలే విడుదలైన మరో పాన్ ఇండియన్ మూవీ కంగువలోను కీలక పాత్రను పోషించింది. మునుముందు సౌత్ లో పలు భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది.

అలాగే దిశా పటానీ వ్యక్తిగత జీవితం, డేటింగ్ లైఫ్ గురించి తెలిసిందే. దిశా గతంలో ట్యాలెంటెడ్ హీరో టైగర్ ష్రాఫ్ తో డేటింగ్ చేసింది. అతడితో కొన్నేళ్ల పాటు డేటింగ్ చేశాక, బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ ఇప్పుడు మంచి స్నేహితులుగా ఉన్నారు. అయితే టైగర్ ష్రాఫ్ కంటే ముందే దిశా వేరొకరి చేతిలో మోసపోయిందని తాజాగా లీకైంది. దిశా పటానీ గతంలో పార్థ్ సమథాన్ అనే టీవీ నటుడితో డేటింగ్ చేసింది. పార్త్ మాజీ బిగ్ బాస్ కంటెస్టెంట్ .. మాస్టర్ మైండ్ వికాస్ గుప్తాకు సన్నిహితుడు. వికాస్ -పార్త్ బహిరంగంగా గొప్ప స్నేహితులు అని అందరికీ తెలుసు. దిశాతో పార్థ్ ఒకానొక సమయంలో నిండా ప్రేమలో మునిగాడు. దిశ గురించి పిచ్చిగా పొసెసివ్‌గా ఉండేవాడు. కానీ ఆ ఇద్దరికీ ఓ ప్రత్యేక కారణం వల్ల బ్రేకప్ అయింది. దిశా అతడిని విడిచిపెట్టడానికి కారణం.. తన ఫోన్‌ను దిశా నిరంతరం తనిఖీ చేయడమేనని తెలిసింది. దిశా పొసెసివ్‌నెస్‌ని చూసి, ఆమెను విడిచిపెట్టాలని పార్థ్ నిర్ణయించుకున్నాడు. దిశా టైగర్ ష్రాఫ్‌తో డేటింగ్ ప్రారంభించింది, కానీ కొన్ని సంవత్సరాల క్రితం సంబంధం ముగిసింది.

## "ఎర్రచీర - ది బిగినింగ్" నుంచి సాంగ్



బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్‌టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. డిసెంబర్ 20న "ఎర్రచీర - ది బిగినింగ్" తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. సినిమా నుంచి 'తొలి తొలి ముద్దు' సాంగ్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ - మా మూవీలోని తొలి తొలి ముద్దు సాంగ్ రిలీజ్ ఈవెంట్ కు గెస్ట్ గా వచ్చిన వీరశంకర్ గారికి థ్యాంక్స్. "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమా హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్ తో ఉంటుంది. ఇలాంటి సీరియస్ సబ్జెక్ట్ లో ఒక మంచి రొమాంటిక్ సాంగ్ రూపొందించాలని అనుకున్నాం. భార్య భర్తల మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ ఇది. ముద్దు అనే పదంతో పాట ఉండాలని అనుకున్నాం. మా ఆలోచనకు తగినట్లే జయసూర్య మంచి లిరిక్స్ ఇచ్చారు. అలాగే ప్రమోద్ ఆకట్టుకునేలా కంపోజ్ చేశారు. ఈ పాటలో సెట్ వర్క్ ఆకర్షణగా నిలుస్తుంది. 3 రోజులు ఈ పాట చిత్రీకరించాం. మేము అనుకున్నట్లే బాగా వచ్చింది. మా "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమాను డిసెంబర్ 20న రిలీజ్ చేయబోతున్నాం. డిసెంబ్ 15వ తేదీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తాం.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**